Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | సంపుటి :2 | సంచిక: 55 | హైదరాబాద్ | 17 ఆదివారం నవంబర్ 2024 | పేజీలు: 8 | రూ.3/-

### ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే, అజిత్ పవార్ లు

# కాలరాసారు

- శిండే.. అజిత్ పవార్ లు గుజరాత్ గులాంలుగా మారారు
- తెలంగాణ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసింది
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం
- ఏడాది కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం
- మహారాష్ట్రఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి



**చంద్రాపూర్,నవంబర్ 16(తెలంగాణ వీణ):**

శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర చంద్రాపూర్ నియోజవర్గం గుగ్గూస్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసిందని తెలిపారు. ?మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. ఏడాది కాలంలో తెలంగాణలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చామని క్లారిటీ ఇచ్చారు. ఈ దేశంలో గుజరాత్ సహా ఏ రాష్ట్రంలోనూ ఏడాది కాలంలో 50 వేల ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు.మహారాష్ట్రలో ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే%% అజిత్ పవార్ కాలరాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రాపూర్ లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రవీణ్ పడ్ వేకర్ ను 50 వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ ప్రవీణ్ ను గెలిపిస్తే మీకు ఇక్కడ ఒక అన్న ఉంటారు%% హైదరాబాద్ లో మరో అన్నగా నేను ఉంటా అన్నారు. ఇక రేపు ఇక రెండోరోజు ఆదివారం ఉదయం నాగ్‌పూర్ నుంచి నాందేడ్ చేరుకుంటారు. నయగావ్, భోకర్??, షోలాపూర్? నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ప్రచారం అనంతరం అక్కడి నుంచి మళ్లీ హైదరాబాద్ కు తిరిగి రానున్నట్లు తెలుస్తుంది. ఈ నెల 2 0 న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి మధ్య హెూరాహెూరీ పోరు సాగుతోంది. ఈ నేపథ్యంలో అధికార ఎన్డీయే కూటమి, విపక్ష ఇండియా కూటమి గెలుపు కోసం శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. కాంగ్రెస్ తరపున ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితరులు ప్రచారం చేస్తున్నారు. ఎన్డీయే కూటమి తరపున ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రచారం చేస్తున్నారు. తెలుగువారు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్‌కు చెందిన రాష్ట్ర మంత్రులు, ఎంపీలు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎన్డీయే నుంచి కేంద్రమంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రచారంలో సందడి చేశారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే ముంబైలో బీజేపీ నేతలు తమ మిత్రపక్షం ఏపీ సీఎం చంద్రబాబు బాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లను ప్రచారానికి ఆహ్వానించారు. ఈనేపథ్యంలో నేడు పవన్ కళ్యాణ్ ప్రచారం చేపట్టారు.



### కిషన్ రెడ్డి

## తెలంగాన బిడ్డేనా?

#### డిఎన్ఎ పరీక్ష చేయించుకుంటే మంచిది

#### మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు

**వరంగల్,నవంబర్16(తెలంగాణ వీణ):**

కిషన్ రెడ్డి తెలంగాన బిడ్డేనా? ...డిఎన్ఎ పరీక్ష చేయించుకుంటే మంచిది అంటూ మంత్రి పొన్నం ప్రభాక్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. వరంగల్‌లో మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. కిషన్ రెడ్డి నువ్వు తెలంగాణ బిడ్డవేనా.. ఒకసారి డీఎన్ఏ పరీక్ష చేసుకో అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కిషన్ రెడ్డి పిలుపునిచ్చిన ఒక రోజు మూసీ నిద్ర కార్యక్రమంపైన మంత్రి పొన్నం ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ డైరెక్షన్ మేరకే కిషన్ రెడ్డి మూసీ నిద్ర చేస్తున్నారని.. మూసీ నిద్ర కాదు ముందు మీ మొద్దు నిద్ర వీడండని ఎద్దేవా చేశారు. మూసీ కాలువ వాసన చూసిన తర్వాతైనా దైవ సాక్షిగా వాస్తవాలు చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రం నుండి తెలంగాణకు ఒక్క రూపాయి తీసుకొచ్చే శక్తి నీకు లేదని కిషన్ రెడ్డిని విమర్శించారు. కలెక్టర్?ను కొట్టిన వారిని సమర్ధించిన నువ్వు కేంద్ర మంత్రిగా అర్హుడివా అంటూ నిలదీశారు. ఒక ఐఏఎస్ అధికారిపై దాడి జరిగితే కేంద్రమంత్రిగా ఖండించక పోగా సమర్ధించడం బాధాకరమని అన్నారు. అధికారులను కొట్టినోన్ని.. కొట్టిచ్చినొన్ని వదిలే ప్రసక్తే లేదని స్టాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు పొన్నం. హైడ్రా, మూసీ, అధికారులపై దాడి ఘటనపై అసలు బీజేపీ స్టాండ్ ఏంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీగా నువ్వేం చేశావ్.. నేనేం చేశానో దమ్ముంటే బహిరంగ చర్చకు రా అని కిషన్ రెడ్డికి సవాల్ విసిరారు.

### ఉత్తరప్రదేశ్‌లో

## అర్ధరాత్రి అగ్నిప్రమాదం

#### మెడికల్ కాలేజీ చైల్డ్‌వార్డ్‌లో షార్ట్‌సర్క్యూట్ !!-10 మంది చిన్నారులు మృతి

#### మరో16 మంది చిన్నారులు తీవ్ర గాయాలు

**ఝాన్సీ, నవంబర్ 16(తెలంగాణ వీణ):**

ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఝాన్సీలోని మెడికల్ కాలేజీ చైల్డ్‌వార్డ్‌లో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో 10 మంది చిన్నారులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మరో16 మంది చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. షార్ట్‌సర్క్యూట్ వల్లే మంటలు చెలరేగాయని ఇంతకుముందు చెప్పినా ఇప్పుడు భిన్నమైన వార్తలు వస్తున్నాయి. ఆక్సిజన్ సిలిండర్ పైపును కనెక్ట్ చేసేందుకు ఓ నర్సు అగ్గిపుల్ల వెలిగించిందని, అగ్గిపుల్ల వెలిగిన వెంటనే వార్డు మొత్తం మంటలు చెలరేగాయని ప్రత్యక్ష సాక్షి చెప్పారు.ఝాన్సీలోని రాణి లక్ష్మీబాయి మెడికల్ కాలేజ్‌లో తన కొడుకును చేర్చిన వారిలో హమీర్‌పూర్ నివాసి భగవాన్ దాస్ ఒకరు. నిన్న మంటలు చెలరేగినప్పుడు.. భగవాన్ దాస్ వార్డులో ఉన్నాడు. ప్రాథమిక విచారణలో షార్ట్ సర్క్యూట్ కారణమని అధికారులు తెలిపారు. కానీ ఈ ఘటన వెనుక అసలు కారణాన్ని ప్రత్యక్ష సాక్షి భగవాన్ దాస్ చెప్పాడు. భగవాన్ దాస్ ప్రకారం.. పిల్లల వార్డులో ఆక్సిజన్ సిలిండర్ పైపును కనెక్ట్ చేయడానికి నర్సు అగ్గిపుల్లని వెలిగించింది. ఆమె అగ్గిపెట్టె వెలిగించిన వెంటనే, వార్డు మొత్తం మంటలు చెలరేగాయి. మంటలు చెలరేగిన వెంటనే, భగవాన్ దాస్ 3 నుంచి 4 మంది పిల్లలను తన మెడకు చుట్టికుని బయటకు పరిగెత్తాడు. కొంత మందిని రక్షించాడు. ఇదిలా ఉండగా.. ఈ ఘటనపై మరో ఆశ్చర్యకరమైన విషయం తెలిసింది. అగ్నిప్రమాదం జరిగిన తర్వాత అగ్నిమాపక అలారం మోగింది. కానీ.. ఆ వార్డులో ఉంచిన అగ్నిమాపక సిలిండర్ల వల్ల ఎలాంటి ప్రయోజనం లేకపోయింది. సిలిండర్‌లో నింపిన లిక్విడ్‌ను గడువు తేదీ కూడా ముగిసినట్లు తేలింది. అంటే అగ్నిమాపక యంత్రం గడువు ముగిసి ఏళ్లు గడుస్తున్నా.. ఈ సిలిండర్లు ఖాళీగా ఉన్నాయని చూపించేందుకు ఇక్కడే ఉంచారు.




## మూసీ బాధితులకు బిజెపి అండ

#### బాధితులతో కలసి నిద్రపోతున్నా: కిషన్ రెడ్డి


**హైదరాబాద్,నవంబర్16(తెలంగాణ వీణ):**



మూసీ బాధితుల పక్షాన పోరాటం చేసే బాధ్యతను భాజపా తీసుకుంటుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. శనివారం బాధిత ప్రాంతాల్లో వారితో కలిసి నిద్రపోతున్నామని చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతమైన అంబర్‌పేట తులసీనగర్‌లో బాధిత కుటుంబాలతో కలిసి రాత్రి బస చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనతో స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదనలో ఉన్నారని, ఎప్పుడు బుల్డోజర్‌తో ఇల్లు కూలగొడతారో అనే భయంతో ప్రజలున్నారని చెప్పారు. ప్రజలకు భరోసా కల్పించేందుకే భాజపా అనేక బస్తీల్లో రాత్రి బస చేస్తుందన్నారు. మూసీ బాధితుల బాధ్యత తమ పార్టీ తీసుకుంటుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ మూసీ సుందరీకరణ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే కుట్ర చేస్తోందని ఆరోపించారు.

### ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి

# మా నినాదం



- బాజాపా ప్రభుత్వంలో అభివృద్ధికి ప్రాధాన్యత
- ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉంటుంది
- భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ
- ఉగ్రవాదులు భారత్‌ను భయ పెట్టలేరు
- పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరిన ప్రధాని

02

# ప్రతిపక్షం ఫామ్‌హౌస్‌కే పరిమితమైంది

**పదకొండు నెలల్లో మెరుగైన పాలన**

**కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు**

**విద్యావిధానం మారాలనే యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు**

**తెలంగాణ పీసీసీచీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్**

**హైదరాబాద్, నవంబర్ 16(తెలంగాణ వీణ):**

గత పదేళ్లపాలన కంటే పదకొండు నెలల్లో మెరుగైన పాలన అందించామని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా నేతలతో మహేశ్ కుమార్ గౌడ్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య పాత్ర పోశించిందని అభిప్రాయపడ్డారు. పోరాటాలకు, చైతన్యానికి వరంగల్ మారు పేరు అని కొనియాడారు. ఈనెల 19న వరంగల్ లో నిర్వహించబోయే మహిళా సదస్సులో లక్షమంది మహిళలు పాల్గొంటారని అన్నారు. ఈ సదస్సులో 11 నెలల ప్రజాపాలనను సీఎం వివరిస్తారని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని ప్రజలు అనుకున్నారని కానీ కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో భూముల దోపిడీ అంతా ఇంతా కాదని మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యా విధానం మారాలనే యంగ్ ఇండియా స్కూళ్లను తీసుకువచ్చామని చెప్పారు. దేశానికి ఆదర్శంగా ఉండేలా వైద్య రంగంలో మార్పులు తీసుకువస్తున్నామని అన్నారు. ప్రతిపక్షాలు బలంగా ఉండాలని కాంగ్రెస్ కోరుకుంటుందని కానీ బీఆర్ఎస్ ఫామ్ హౌస్ కే పరిమితమైందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రతిపక్షం కూడా లేకుండా పోయిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీనే ఉండదని స్పష్టం చేశారు. బీజేపీ కులమతాల పేరుతో రాజకీయాలు చేస్తూ ఉనికి కోసం ప్రయత్నిస్తోందని చెప్పారు. తొమ్మిది నెలల్లోనే 48వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. పదేళలో బీఆర్ఎస్ ఇచ్చిన ఉద్యోగాల కంటే తమ ప్రభుత్వం తొమ్మిది నెలలో ఇచ్చిన ఉద్యోగాలే ఎక్కువ అని అన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ యాభైవేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని ఆరోపించారు. ఆ లెక్కన తాము ఒకే ఏడాది అన్ని ఉద్యోగాలు ఇవ్వగలిగామని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారుమయం అయిందన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి మా నినాదం

**న్యూఢిల్లీ, నవంబర్ 16(తెలంగాణ వీణ):**

ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరారు. ఉగ్రవాదులు తమ ఇళ్లలో కూడా సురక్షితంగా ఉండలేకపోతున్నారన్నారు. భయం భయంగా జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మోడీ అన్నారు. శనివారం హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని ఉగ్రవాదం, అభివృద్ధి, ప్రభుత్వ విధానాలపై కూలంకషంగా చర్చించారు. సదస్సు ప్రాంగణంలో ప్రదర్శించిన 26/11 ముంబయి పేలుళ్ల కథనాలను వీక్షించిన ఆయన ఆ ఘటనపై స్పందించారు. "ఈ రోజు నేను 26/11 దాడికి సంబంధించిన నివేదికలను ఎగ్జిబిషన్‌లో చూశాను. ఆ సమయంలో ఉగ్రవాదం భారతీయులకు పెద్ద ముప్పు. ప్రజలు సురక్షితంగా లేరని భావించారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఇప్పుడు ఉగ్రవాదులు తమ సొంత ప్రదేశాల్లో కూడా సురక్షితంగా లేరు. భయంభయంగా బతుకుతున్నారు. ఇక, వారు మనల్ని భయపెట్టలేరు" అని ఆయన అన్నారు. అనంతరం మోడీ తమ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఎప్పుడూ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉందని అన్నారు. 'ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి' అనేది తమ ప్రభుత్వ స్పష్టమైన లక్ష్యమన్నారు. తాము ప్రజా ప్రయోజనాల దిశలో మాత్రమే పయణిస్తున్నామన్నారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ప్రధాని మోడీ అన్నారు. భారతదేశాన్ని సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం, భారతీయులు తమ నమ్మకాన్ని అందించారని, ఆ నమ్మకాన్ని పూర్తి చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నామని ఆయన అన్నారు. సోషల్ మీడియా ద్వారా వ్యాప్తి చెందుతున్న తప్పుడు సమాచారం, పుకార్లను కూడా ఆయన ప్రస్తావించారు. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో యువతలో రిస్క్ తీసుకునే స్ఫూర్తి కొరవడిందని, అయితే గత 10 ఏళ్లలో ఇది పూర్తిగా మారిపోయిందని ప్రధాని మోడీ తెలిపారు. ప్రస్తుతం భారతదేశంలో 1.25 లక్షలకు పైగా నమోదైన స్టార్టప్‌లు ఉన్నాయని, మన యువత దేశం గర్వించేలా చేయాలని ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన పారిశుధ్యం, ఉపాధి కల్పన పథకాలను కూడా ప్రధాని ప్రస్తావించారు. "మన దేశంలో మరుగుదొడ్లు నిర్మించాలనే ప్రచారం ప్రారంభించబడింది. ఈ పథకం పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంలో మాత్రమే కాకుండా ఉపాధిని సృష్టించడం, ఆర్థిక వ్యవస్థను పెంపొందించడంలో సహాయపడింది. ఈ పథకం గౌరవం, భద్రతను అందిస్తుంది." అని తెలిపారు.

# అఘాడీ కూటమి కంటే మాది భిన్నమైన అభివృద్ధి

**మహాయుతి ప్రభుత్వ హయాంలో పరిపాలన అందించారు**

**మహారాష్ట్రలో పోటీ అంతా రెండు కూటముల మధ్యనే ..**

**మహారాష్ట్రలో బీజేపీ కార్యకర్తలతో సమావేశంలో మోదీ**

**న్యూఢిల్లీ, నవంబర్ 16(తెలంగాణ వీణ):**

మహారాష్ట్రలో మరోసారి మహాయుతి ప్రభుత్వం రావాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారని ప్రధాని మోదీ అన్నారు. తమ కూటమి ప్రభుత్వ పనితీరుపై ఇక్కడి ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. సమాజంలోని ప్రతీ వర్గానికి సాధికారత కల్పించడమే తమ లక్ష్యమన్న ప్రధాని మోదీ.. అఘాడీ కూటమి కంటే తమది భిన్నమైన అభివృద్ధి పంథా అని ప్రకటించారు. మేరా బూత్ సబ్సే మజ్ బూత్ కార్యక్రమంలో భాగంగా.. మహారాష్ట్రకు చెందిన బీజేపీ కార్యకర్తలతో సమావేశమైన మోదీ.. మరోసారి మహారాష్ట్రలో బీజేపీ కూటమి విజయం సాధిస్తుందంటూ భరోసా కల్పించారు. 2.5 ఏళ్ల మహాయుతి ప్రభుత్వ హయాంలో మహారాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన అందించారని ప్రశంసించిన మోదీ.. ప్రజలు సైతం అత్యంత సంతృప్తిగా ఉన్నారన్నారు. అందుకే..రానున్న ఐదేళ్లు మనమే ఉండాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారంటూ ప్రకటించారు.ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తల కృషిని ప్రశంసించిన ప్రధాని మోదీ.. మీ అవిశ్రాంతి ప్రయత్నాల వల్లే పార్టీ ఈ తీరుగా బలపడింది అంటూ అభినందనలు తెలిపారు. నెలల తరబడి పార్టీ కోసం కార్యకర్తల పడిన కష్టాలకు ప్రతిఫలం మరికొన్ని రోజుల్లోనే వస్తుందన్నారు. అయితే.. ఎలక్షన్ల వరకు ఇలానే కృషి చేయాలంటూ కార్యకర్తలకు కర్తవ్య బోధ చేశారు. కాగా.. మహారాష్ట్రలో పోటీ అంతా రెండు కూటముల మధ్యనే ఉంది. ఇందులో మహాయుతి కూటమిలో భారతీయ జనతా పార్టీ (బిజెపి), ఏక్‌నాథ్ షిండే శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) ఉన్నాయి. మరోవైపు, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి )లో కాంగ్రెస్, ఉద్ధవ్ థాకరేకి చెందిన శివసేన శరద్ పవార్ వర్గానికి చెందిన , అఖిలేష్ యాదవ్ సమాజ్ వాదీ పార్టీ, ఇతర కొన్ని చిన్న పార్టీలు కలిసి పోటీ చేస్తున్నాయి.

## ఫోన్‌ట్యాపింగ్ కేసు దర్యాప్తు వేగవంతం

**విచారణకు హాజరైన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**

**హైదరాబాద్, నవంబర్ 16(తెలంగాణ వీణ):**

ఫోన్ ట్యాపింగ్ కేసులో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విచారణకు హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఏసీపీ ఆయన్ను విచారిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆయనకు ఇటీవల పోలీసులు నోటీసులు అందజేశారు. ఇప్పటికే ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను పోలీసులు విచారించారు. ఇప్పటికే అరెస్ట్ అయిన నలుగురి చరవాణులను పోలీసులు విశ్లేషించారు. నిందితుల చరవాణుల్లో కాల్ డేటా ఆధారంగా రాజకీయ నేతలకు నోటీసులు ఇస్తున్నారు. జైపాల్ యాదవ్ స్టేట్‌మెంట్‌ను పోలీసులు రికార్డ్ చేయనున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది?

**హైదరాబాద్, నవంబర్ 16(తెలంగాణ వీణ):**

ట్రిపుల్ ఐటీ ముట్టడికి వెళ్తున్న ఏబీవీపీ నాయకులు అరెస్ట్‌లను కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఖండించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ స్పందిస్తూ.. ఏబీవీపీ నాయకులపై పోలీసుల, బాసర ట్రిపుల్ ఐటీ సెక్యూరిటీ సిబ్బంది దాడి చేయడం దుర్మార్గమన్నారు. ఆత్మహత్య చేసుకున్న బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థినికి న్యాయం చేయమంటే విచక్షణారహితంగా దాడి చేయిస్తారా? అని, బాసర ట్రిపుల్ లో పరిస్థితి రోజురోజుకూ దిగజారుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది? విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా? అని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా.. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ఎందుకు పరిష్కరించడం లేదు? అని, విద్యార్థుల పక్షాన ఆందోళన చేస్తున్న ఏబీవీపీ నాయకులను ఎక్కడికక్కడ అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని ఆయన మండిపడ్డారు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు బండి సంజయ్. ట్రిపుల్ ఐటీ విద్యార్థి స్వాతి ప్రియ ఆత్మహత్యకు కారణాలపై సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న స్వాతిప్రియ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని బండి సంజయ్ అన్నారు. అరెస్ట్ చేసిన ఏబీవీపీ నాయకులను తక్షణమే విడుదల చేయాలని, ఇంకా జాప్యం చేయకుండా బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు బండి సంజయ్.

# బ్రెజిల్ పర్యటనకు ప్రధాని నరేంద్రమోడీ

**జీ -20 సమ్మిట్ లో**

**పాల్గొనేందుకు పర్యటన**

**న్యూఢిల్లీ, నవంబర్ 16(తెలంగాణ వీణ):**

ప్రధాని నరేంద్రమోడీ బ్రెజిల్‌లో జరిగే జీ-20 సమ్మిట్ కోసం బయలుదేరారు. బ్రెజిల్ సహా గయానా, నైజీరియా దేశాల్లో పర్యటించనున్నారు. గతేడాది జీ-20 సమావేశానికి భారత్ ఆతిథ్యం ఇచ్చింది. 17 ఏళ్ల తర్వాత భారత ప్రధాని నైజీరియాలోలో పర్యటించబోతున్నారు. 5 దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని గయానకు వెళ్లడం ఇదే మొదటిసారి. ప్రధాని తన 5 రోజుల పర్యటనలో మొదటి రెండు రోజులు(నవంబర్ 16-17) నైజీరియాలో గడపనున్నారు. "నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానం మేరకు, పశ్చిమ ఆఫ్రికా ప్రాంతంలో మా సన్నిహిత భాగస్వామి అయిన నైజీరియాకు ఇది నా మొదటి పర్యటన. మా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి నా పర్యటన ఒక అవకాశంగా నిలుస్తుంది. ప్రజాస్వామ్యం, భాగస్వామ్య విశ్వాసం గురించి నేను భారతీయ సమాజాన్ని, నైజీరియాలోని స్నేహితులను కలవడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను." అంటూ ప్రధాని ట్వీట్ చేశారు. నవంబర్ 18-19 తేదీల్లో బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా ఆతిథ్యం ఇవ్వనున్న %+%20 సమ్మిట్‌లో పాల్గొనేందుకు ప్రధాని తదుపరి బ్రెజిల్‌లోని రియో ??డి జెనీరోకు వెళతారు. ఆ తర్వాత ప్రధాని గయనాలో పర్యటించనున్నారు. 1968 తర్వాత ఒక భారత ప్రధాని ఈ దేశానికి వెళ్లడం ఇదే తొలిసారి. అక్కడ ప్రవాసులను ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు గయానా పార్లమెంట్‌లో ప్రసంగిస్తారు. తన పర్యటనలో మోడీ 2వ ఇండియా-కారికోమ్ సమ్మిట్‌లో కరేబియన్ దేశాల నాయకులతో చర్చించనున్నారు.

# శిరోమణి అకాలీదళ్ అధ్యక్ష పదవికి సుఖ్‌బీర్ సింగ్ బాదల్ రాజీనామా

**చండీగఢ్ నవంబర్ 16(తెలంగాణ వీణ):**

శిరోమణి అకాలీదళ్ అధ్యక్ష పదవికి సుఖ్‌బీర్ సింగ్ బాదల్ (62) శనివారం రాజీనామా చేశారు. ఈ విషయాన్ని పంజాబ్ మాజీ విద్యాశాఖ మంత్రి దల్జిత్ ఎస్ చీమా ట్వీట్ చేశారు. కొత్త అధ్యక్షుడి ఎన్నికకు మార్గం సుగమం చేసేందుకు ఎస్ఎడి అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ ఈరోజు పార్టీ వర్కింగ్ కమిటీకి తన రాజీనామాను సమర్పించినట్లు చీమా ట్వీట్ చేశారు. ఇటీవల సిక్కు మత పెద్దలు సుఖ్‌బీర్‌ను టంకయ్యాగా డిక్లేర్ చేసిన విషయం తెలిసిందే. ఆ కేసులో ఆయనకు శిక్ష పడాల్సి ఉంది. సిక్కు మత సూత్రాలను ఉల్లంఘించిన వారిని టంకయ్యాగా పేర్కొంటారు. ఆ కేసులో దోషిగా తేలిస్తే, ఆ మత ఆచారం ప్రకారం శిక్ష వేస్తారు.తన నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేసినందుకు.. పదవీకాలం మొత్తం హృదయపూర్వక మద్దతు, సహకారాన్ని అందించినందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలందరికీ సుఖ్‌బీర్ సింగ్ బాదల్ కృతజ్ఞతలు తెలిపారు. కాగా.. తదుపరి కార్యాచరణపై చండీగఢ్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు అకాలీదళ్ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు బల్వీందర్ సింగ్ భుందార్ వర్కింగ్ కమిటీ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఇదిలా ఉంటే.. అకాలీదళ్ అధ్యక్ష, ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ సమావేశానికి డిసెంబర్ 14న ఎన్నికలు జరగనున్నాయి.

# త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి అరుదైన రికార్డు

**అత్యధిక కేసులు పరిష్కరించిన**

**జస్టిస్ అమర్నాథ్ గౌడ్**

**త్రిపుర, నవంబర్ 16(తెలంగాణ వీణ):**

త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అమర్నాథ్ గౌడ్‌కు అరుదైన రికార్డు దక్కింది.. న్యాయమూర్తిగా అత్యధిక కేసులు పరిష్కరించి జస్టిస్ అమర్‌నాథ్‌గౌడ్ రికార్డ్ సృష్టించారు.. ఈ క్రమంలో.. తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా శనివారం ఆయన పురస్కారం అందుకున్నారు.. మరోవైపు.. జస్టిస్ అమర్‌నాథ్‌గౌడ్‌కు యూకే వండర్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో చోటు దక్కింది. 2017 నుంచి ఇప్పటివరకు 92 వేల కేసులు పరిష్కరించారు జస్టిస్ అమర్‌నాథ్‌గౌడ్.. హైదరాబాద్ వాసి అయిన జస్టిస్ అమర్నాథ్ గౌడ్.. న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న సమయంలోనే 2017లో సుప్రీంకోర్టు కొలీజియం ఆయన్ను తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా నియమించింది. ఆ తర్వాత త్రిపుర హైకోర్టుకు బదిలీ అయ్యారు.. ఈ సందర్భంగా తన బెంచ్‌లో కేసులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని జస్టిస్ అమర్నాథ్ గౌడ్ తెలిపారు.

# వాజ్‌పేయ్ పునాదులు వేస్తే..మోడీ బలోపేతం చేశారు

**ఆర్థికంగా బలమైన దిశగా భారత్ పయనం**

**భారత యువతకు ప్రపంచాన్ని శాసించే శక్తి**

**దేశ రాజకీయాల్లో తెలుగుదేశం**

**ఎప్పుడూ ముందే**

**హిందుస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో బాబు**

**న్యూఢిల్లీ,నవంబర్16(తెలంగాణ వీణ):**

తెలుగుదేశం పార్టీ తొలి నుంచీ దేశ రాజీయాల్లో కీలక పాత్ర పోషించిందని ఎపి సిఎం చంద్రబాబు గుర్తు చేశారు. దేశాభివృద్ధి కోసం తెలుగుదేశం ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. భాజపాకి వాజ్‌పేయా పునాదులు వేస్తే.. నరేంద్రమోదీ బలోపేతం చేశారు. మోదీ నేతృత్వంలో దేశం ఆర్థికంగా బలంగా తయారవుతోందని, రానున్న రోజుల్లో ప్రపంచంలో భారతదేశం రెండు, మూడు స్థానాల్లో ఉంటుందని అన్నారు. నరేంద్రమోదీ మా నాయకుడు. ఆయన నేతృత్వంలోనే ముందుకు వెళ్తాం. హరియాణా సీఎం ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ప్రధాని ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి సీఎంల సమావేశం జరిగింది. నాలుగు గంటల పాటు జరిగిన సమావేశంలో 2029 ఎన్నికలకు ఏ విధంగా సమాయత్తం అవ్వాలనే విషయంపై మోదీ అందరి అభిప్రాయాలు తీసుకున్నారు. దిల్లీలో పర్యటించిన చంద్రబాబు.. హిందూస్థాన్ టైమ్స్ లీడర్ షిప్ సమ్మిట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పుడు చైనా, జపాన్ సహా అనేక ప్రపంచ దేశాల్లో వయోధికులు ఎక్కువైపోయారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో ఈ సమస్య ప్రారంభమైంది. ఫెర్టిలిటీ రేటు ఇక్కడ తగ్గిపోతోంది. సాధారణంగా ఇది 2.1 కంటే ఎక్కువగా ఉంటే సమస్య ఉండదు. ప్రస్తుతం బోర్డర్ లైన్‌లో జననాల రేటు ఉంది. ఇది కాస్త తగ్గితే జపాన్, చైనా మాదిరి సమస్య మన దేశంలో కూడా మొదలవుతుంది. భారతదేశంలో 145 కోట్ల జనాభా ఉంది. పాపులేషన్ మేనేజ్‌మెంట్ చేస్తే ప్రపంచంలో మనల్ని కొట్టేవారే ఉండరు. మనం ఒక ప్రణాళికాబద్ధంగా అమల్లోకి తీసుకువస్తే.. 30-40 కోట్ల మంది భారతీయులు ప్రపంచంలో అన్ని మూలలకు వెళ్లి పని చేసి దేశానికి ఆదాయం తీసుకొస్తారు. బ్రిటీష్ వాళ్లు భారత్‌కి వచ్చి పరిపాలించిన తరహాలో మనం కూడా ప్రపంచదేశాలకు వెళ్లి ఆ దేశాలను ఏలుతాం. ఒకప్పుడు ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకుండా నిబంధనలు పెట్టాను. ఇప్పుడు ఆ నిబంధన తొలగించి... కనీసం ఇద్దరు పిల్లలు ఉంటే తప్ప పోటీకి అర్హత లేదని పెట్టాలని చెబుతున్నా. మానవ వనరులు, నైపుణ్యాల అభివృద్ధి జరగాలి.. దానికి అనుగుణంగా పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ కల్పన జరగాలి. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఒకటో తరగతి నుంచే ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఏపీలో కూడా 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం అవుతున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, అసంతృప్తితో పాటు.. ఎన్డీఏ కూటమిపై జనానికి భరోసా కలిగింది. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. ఎన్నికల ఫలితాలు ఏకపక్షంగా వస్తాయని మేం ముందుగానే ఊహించాం. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 57 శాతం ఓట్లు.. 93 శాతం సీట్లు కూటమికి ప్రజలు ఇచ్చారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా పవన్ కల్యాణ్ మూడు పార్టీలను కలిపారు. దాని ఫలితం ఇప్పుడు చూశాం. జాతీయ స్థాయిలో కూడా భాజపాకి పూర్తి మెజారిటీ వస్తుందని అనుకున్నాం. కూటమిలో ఎటువంటి సమస్యలు లేవు, అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతున్నాం. మా కూటమి దీర్ఘకాలం కొనసాగుతుందని చంద్రబాబు అన్నారు. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిత్వ హననానికి పాల్పడటం దారుణమని ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. గత వైకాపా పాలనలోనూ..ఇప్పుడూ ఇలాంటి దురాగతాలు లెక్కకు మిక్కిలి



తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# నాగారం మున్సిపల్ అభివృద్ధికి చర్యలు...

## రూ. 7.8 కోట్ల నిధులకు కౌన్సిల్ తీర్మానం..





**తెలంగాణవీణ, కీసర :**

నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి తగిన నిధులు వెచ్చించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సమావేశంలో 20 వార్డులలో చేపట్టే పలు అభివృద్ధి పనులకుగాను రూ. 7 కోట్ల 8 లక్షలతో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వివిధ పనులకు నిధులు వెచ్చించాలనీ కౌన్సిల్ తీర్మానం చేసింది. ఈ సందర్భంగా ఏంపీ మాట్లాడుతూ మనపై నమ్మకంతో గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీలకతీతంగా మున్సిపల్ అభివృద్ధికి తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి చర్యలు చేపడితే ప్రజలు ఎప్పటికీ ఆదరిస్తారన్నారు.మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్న కౌన్సిలర్లకి ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్లు, మేనేజర్ కె. చంద్రశేఖర్, విద్యుత్ శాఖ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**సీసీ రోడ్డు నిర్మాణానకి శ్రీకారం...**

నాగారం మున్సిపల్ పరిధిలోని మూడో వార్డు సుచిత్ర కాలనీలో రూ. 15 లక్షల వ్యయంతో చేపట్టే సీసీ రోడ్డు పనులకు శనివారం మున్సిపల్ ఛైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి స్థానిక కౌన్సిలర్ గోక కళావతితో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమములో వైస్ ఛైర్మన్ బండారి మల్లేశ్ ,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన షురూ

**తెలంగాణవీణ , కీసర :**

మున్సిపాలిటీలోని ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి ఆదేశించారు. శనివారం నాగారం పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి ఎల్ఆర్ఎస్ -2020 పైన టౌన్ ప్లానింగ్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ -2020 ప్రక్రియ ధరఖాస్తులను పరిశీలించి ప్రక్రియ వేగవంతం చేయుటకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు కార్యక్రమంలో మేనేజర్ చంద్రశేఖర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# పేదవారికి అండగా సుఖినోభవంతు ట్రస్ట్...

**తెలంగాణవీణ, కాప్రా**

సుఖినోభవంతు ట్రస్టు సేవే లక్ష్యంగా పనిచేస్తోందని ట్రస్ట్ ఛైర్మన్ రత్నప్రభ తెలిపారు. శనివారం ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో కాప్రా ఈశ్వరిపురి కాలనీలో కుట్టు మిషిన్,బ్లకేట్ల పంపిన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎ ఎస్ రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పజ్జురి పావని మణిపాల్ రెడ్డి పాల్గొన్నారు. పేద మహిళ వారికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నట్టు తెలుసుకున్న ట్రస్ట్ సభ్యులు నవ్యకి కుట్టు మిషన్ పంపిణీ చేశారు. చలికాలం వల్ల రోడ్డుమీద భిక్షాటనచేస్తున్న వారికి వంద బ్లాక్ ట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ రత్నాప్రభ,వెంకటరమణ,సునీత,వంజరి ప్రవీణ్ కరిపే,మాధవి,హారిక,సింగం రాజు, మరియు ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# తార్నాకలో ఆటో డ్రైవర్లు బిక్షాటన చేస్తూ నిరసన

## కుక్కతోక వంకరలా కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహారం అంటూ ఆటో డ్రైవర్ల మండిపాటు.





**తెలంగాణ వీణ/తార్నాక:**

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారని అందుకు సంకేతంగా శనివారం తార్నాకలో పలు ఆటో డ్రైవర్ సంఘాల జెఏసి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు బిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ సంఘాల జెఏసి నేతలు మాట్లాడుతూ ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలనీ గత నాలుగు రోజుల నుంచి వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టినా ఈ ప్రభుత్వానికి స్పందన లేదని ఆవేధన వ్యక్తం చేశారు. ఆర్టీసిలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మీ పథకంతో మహిళలంతా బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తూ తమ ఉపాధిపై దెబ్బపడిందన్నారు. దీంతో పాటుగా ఓలా ఊబేర్ వంటి సంస్థలతో ఆటో డ్రైవర్లు పూటగడవనీ దయనీయ స్థితిలో ఉన్నారని తెలియజేశారు. కుటుంభ పోషణ, ఆటో ఫైన్ల నెలవారి చెల్లింపులు చేయలేక నానా ఇబ్బందులు పడుతున్నామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లను అన్ని విధాలుగా మోసం చేసిందనే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటేస్తే తమను నట్టేట ముంచే పరిస్థితి తీసుకువచ్చిందనీ, కుక్క తోక వంకర అనే సామెతలా మారిందని అన్నారు. కావునా ఇప్పటికైనా సీఎం రేవంత్రెడ్డి ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ఓలా ఊబేర్ సంస్థలను నిషేధించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో సంఘాల జెఏసి నాయకులు కొమరయ్య యాదవ్, పల్లేర్ల రవి, సాయిలు, హరిబాబు, కుమార్ బాయి, ఈశ్వర్ పాండే గౌడ్ తదితరులున్నారు.

# టంప్‌ని చంపడానికి ప్రయత్నించబోం

## అమెరికాకు ఇరాన్ రాయబారి హామీ

**న్యూఢిల్లీ, నవంబర్ 16(తెలంగాణ వీణ):**

అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ని చంపే ప్రయత్నం చేయబోమని ఇరాన్ గత నెలలో అమెరికాకు తెలియజేసినట్లు తెలుస్తోంది. అమెరికా అధికారులు ఈ విషయాన్ని వాల్ స్ట్రీట్ జర్నల్‌తో పంచుకన్నారు. అక్టోబర్ 14న ఇరాన్ ఈ మేరకు అమెరికకు హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ట్రంప్‌కి వ్యతిరేకంగా ఏదైనా బెదిరింపులు యూఎస్ జాతీయ భద్రతకు సంబంధించిన అత్యున్నత ఆందోళన అని బైడెన్ ప్రభుత్వం ఇరాన్‌కి స్పష్టం చేసిందని, అలాంటి ఏ చర్యనైనా యుద్ధ చర్యగా పరిగణిస్తామని యూఎస్ అధికారులు తెలిపారు. 2020లో డ్రోన్ దాడికి ఆదేశాలు ఇవ్వడం ద్వారా ట్రంప్ నేరం చేశారని ఇరాన్ ఆరోపిస్తోంది. ట్రంప్ హయాంలో ఇరాన్ అత్యంత శక్తివంతమైన మిలిటరీ కమాండర్ జనరల్ ఖాసిమ్ సులేమాని చంపబడ్డాడు.




# విద్యార్థుల ఫీజులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

- బి సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య....

- విద్యార్థులకు ప్రభుత్వం భరోసా కల్పించాల్సి పోయి - ఆటంకం కలిగిస్తోంది

- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రాధాకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులతో భారీ ర్యాలీ....



**తెలంగాణవీణ, కాప్రా**

బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆద్వర్యంలో

విద్యార్థుల ఫీజులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఇసీఐఎల్ చౌరస్తాలో బారీ ర్యాలీ నిర్వహించారు. కాంట్రాక్టర్ల బిల్లులు వేలకోట్లు చెల్లిస్తున్నా, విద్యార్థుల స్కాలర్షిప్ బిల్లులు వందల కోట్లు చెల్లించకపోవటం ఇదేమి న్యాయమంటూ విద్యార్థులు ఆందోళన చేపట్టారు. మూడు సంవత్సరాలుగా విద్యార్థుల స్కాలర్షిప్ బిల్లులు చెల్లించడం లేదనీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11నెలలు గడుస్తున్నా ఒక్క రూపాయి స్కాలర్ షిప్ లకు కూడా బిల్లులు ఇవ్వడం లేదన్నారు. ర్యాలీలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పాల్గొని ప్రసంగించారు. గత నాలుగు నెలలుగా విద్యార్థులు రోడ్లమీద వచ్చి ఉద్యమాలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదనీ, ఆర్థిక శాఖ మంత్రికి కాంట్రాక్టర్లు అంటే చాలా ప్రేమ ఉందికానీ, విద్యార్థులు అంటే పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వ వైఖరి మార్చుకోకపోతే తీవ్రంగా తిరుగుబాటు జరుగుతుందని హెచ్చరించారు. గతంలో స్కాలర్ షిప్ లు, ఫీజుల బకాయిలు చెల్లించాలని కాలేజీ యాజమాన్యాలు నాలుగు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా కాలేజీ బంద్ చేస్తే విద్యార్థుల చదువు దెబ్బ తింటుందని కాలేజీ యాజమాన్యాలకు నచ్చజెప్పి పునః ప్రారంభ చేసినా, ప్రభుత్వానికి బుద్ధి రాలేదనీ ఇప్పుడు అన్ని విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు కలిపి నిరవదికంగా బంద్ చేయిస్తామని ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. 11 నెలల కాలంలో ప్రభుత్వం తెచ్చిన అప్పులు 80వేల కోట్లతే ఆదాయం ఏంటంటే ఒక లక్ష కోట్ల ఆదాయం వచ్చింది. ఇందులో కాంట్రాక్టర్లకు ఎంత చెల్లించారు? ఇతర బిల్లులు ఎన్ని చెల్లించారో శ్వేతపత్రం విడుదల చేయాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. స్కాలర్ షిప్ లు, ఫీజుల బకాయిలు 4వేల కోట్లు తక్షణమే చెల్లించాలన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్లు సంవత్సరానికి 5500 రూపాయలు చెల్లిస్తే అవి ఎక్కడ సరిపోతాయని కృష్ణయ్య ప్రశ్నించారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో సంవత్సరానికి 20వేల రూపాయలు, కర్ణాటక రాష్ట్రంలో 15వేల రూపాయలు స్కాలర్షిప్లు ఇస్తే కాలేజీ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు పెద్దపీట వేస్తే ఇక్కడ మన రాష్ట్రంలో అనేక వాగ్దానాలు చేసి అధికారులకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ 5500 ఇస్తే ఎక్కడ సరిపోతాయన్నారు.ఉద్యోగుల జీతాలు రెండు సార్లు పెంచారనీ, శాసనసభ్యులు, మంత్రుల జీతాలు మూడురెట్లు పెంచారే కానీ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల స్కాలర్ షిప్ లు పెంచకపోవటం శోచనీయమన్నారు. పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలకు అనుగునంగా స్కాలర్ షిప్ లు పెంచాల్సి అవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

# మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడా పోటీలు ప్రారంభం

**చేగుంట తెలంగాణ వీణ**

**నవంబర్ 16**



క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దారుడ్యానికి ఎంతో ఉపయోగపడతాయని రాష్ట్రస్థాయి క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులను జాతీయ స్థాయికి పంపించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు స్నేహపూర్వకంగా క్రీడల్లో పాల్గొనాలని మెదక్ జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ డాక్టర్ రాధాకృష్ణ అన్నారు, చేగుంట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 16 నుండి 18వ తేదీ వరకు 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడా పోటీలను మెదక్ జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ డాక్టర్ రాధాకృష్ణ జ్యోతి వెలిగించి ఆరంభించారు, పాల్గొన్న జిల్లా విద్యాధికారి కి వివిధ జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులు వందన సమర్పణ నిర్వహించారు ఈ క్రీడలలో తెలంగాణ ఉమ్మడి పది జిల్లాల నుండి 240 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగింది, క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు ప్రముఖ సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి ఆర్థిక సహాయంతో బహుమతులతో పాటు క్రీడాకారులకు పిఈటిలకు భోజన వసతి కల్పించారు, క్రీడోత్సవాలకు హాజరైన అతిథులకు వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ప్రముఖ సంఘ సేవకులు పరంజ్యోతి శాలువా మెమెంటోలతో సన్మానించారు అనంతరం జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ, మండల విద్యాధికారి నీరజ మాజీ ఎంపీపీ శ్రీనివాస్, ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి, మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని క్రీడలతో స్నేహ సంబంధాలు పెరగడంతో పాటు వారు తెలిపారు, రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను జాతీయస్థాయి పంపించడం జరుగుతుందని క్రీడల్లో గెలుపు ఓటమి సహజం కాబట్టి ఓటమి చెందిన క్రీడాకారులు నిరుత్సాహపడకుండా రేపటి గెలుపుకు ముందుకు పోవాలని వారు పిలుపునిచ్చారు, జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ డాక్టర్ రాధాకృష్ణ, మండల విద్యాధికారి నీరజ, ఎస్ జి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామ్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్, ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి, తెలంగాణ మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ, కర్ణం గణేష్ రవికుమార్, వివిధ జిల్లాల క్రీడో పాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# సిఎం రిలీఫ్ ఫాండ్ చెక్కును అందచేసిన చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్.

**చేగుంట తెలంగాణ వీణ నవంబర్16**

మాసాయిపేట గ్రామానికి చెందిన వడ్ల సురేఖ శ్రీనివాస్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును వారి బామార్ధి కమ్మరి అమర్నాథ్ కు 20,500/- రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందచేసిన లిచేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్.ఈ కార్యక్రమంలో అమర్నాథ్,సీహం, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# గాంధీ భవన్ లో రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

**తెలంగాణా వీణా హైదారాబాద్**

బి సి లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చైర్మెన్ పదవులు కేటాయించినందుకు అరె కటికె సేవా సమితి గౌడ సంఘం అవర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సి ఎం,తో పాటు టి పి సి సి అధ్యక్షులు మహేశ్ కుమార్,మంత్రి పొన్నం ప్రభాకర్ వేముల నరేందర్, మధు యాష్కీ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.టి పి సి సి జనరల్ సెక్రటరీ చెక్ లెట్ శ్రీనివాస్, అరె కటి కె సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వర్ చౌదరి.హైదారాబాద్ జిల్లా కల్లు గీతా కార్మికుల సంఘం జనరల్. సెక్రటరీ బండి సురేష్. కుమార్ చైర్మన్ చెక్ లెట్ లక్ష్మి,వైస్ ఛైర్మన్ కోట్ల శ్రీనివాస్ డైరెక్టర్లు కృష్ణ.మహేష్ షకీల్ కిషన్ సింగ్.కిరణ్ సాయిరాం లు డ్యాన్సులు చేశారు.అనంతరం టపాకాయలు కాల్చారు. స్వీట్లుపంచిపెట్టారు. ఈ సందర్భంగా చెక్ లెట్ శ్రీనివాస్ మీడియా తో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్ సీ. ఎస్ టి. బీ సీ.మైనారిటీలకు ఛైర్మెన్ పదవులు కేటాయించినందుకూ ఎల్ల వేళలా రుణపడి ఉంటా మని.అందుకు ఆయన చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు.



# సికింద్రాబాద్ నియోజకవర్గంలో తెదేపా సభ్యత్వ నమోదు తీరును పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

తెలుగుదేశం పార్టీ సభ్యత్వం సందర్భాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ నియోజకవర్గంలో సభ్యత్వం జరుగుతున్న తీరుని పరిశీలించేందుకు బక్కని నరసింహులు సికింద్రాబాద్ నియోజకవర్గానికి చేరుకున్నారు.తెలుగుదేశం పార్టీ పొలిటిబ్యూరో సభ్యులు షాద్ నగర్ మాజీ ఎంఎల్ ఏ,తెదేపా తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బక్కని నర్సింహులు శనివారం పర్యటించారు.ఇందులో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గం బౌద్ధనగర్ లోని సీనియర్ నాయకుడు వల్లారపు శ్రీనివాస్ ఇంటికి విచ్చేసి నియోజకవర్గంలోని స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన పత్రికా మీడియా సమావేశం లో మాట్లాడారు. హైదరాబాదును అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ కే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జి వి క్రిష్ణ, చిరంజీవి రాజు, శేషిరేఖ, కట్టా రాములు తదితరులు పాల్గొన్నారు.



# అంజన్న గట్టు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

తుర్కపల్లి మండలం వీరరెడ్డిపల్లి గ్రామ సమీపంలో అంజన్న గట్టు ఆలయంలో కార్తీక మాస ఉత్సవాలల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారి కుటుంబ సభ్యులతో కలసి రామలింగేశ్వర స్వామి వారిని, సాయి బాబను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్తీక మాస ఉత్సవాలలో భాగంగా శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు భారీ గజమాలతో స్వాగతం పలికారు.








# తార్నాక లో ఫుట్ పాతుల పై నిర్మాణాలను తొలగించిన జిహెచ్ఎంసి అధికారులు

**తెలంగాణ వీణ/తార్నాక:**

తార్నాక లో ఫుట్ పాత్ ఆక్రమణలపై జిహెచ్ఎంసి అధికారులు కొరడా జులిపించారు. నిర్మాణాలను కూల్చివేసి ఫుట్పాత్ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. తార్నాక జంక్షన్ విస్తరణలో భాగంగా సికింద్రాబాద్ జిహెచ్ఎంసి ఈ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్( ఈ.ఈ) పేర్రాజు ఆధ్వర్యంలో ఈ కూల్చివేత్తలు సాగాయి. తార్నాకలోని హెచ్.పీ పెట్రోల్ బాంక్ యజమాని ఆక్రమించిన ఉన్న ఫుట్ పాత్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమం లో కూల్చివేతలను అడ్డుకునేందుకు హెచ్పి పెట్రోల్ పంపు యజమాని ప్రయత్నించారు. జిహెచ్ఎంసి అధికారులతో వాగ్వాదానికి దిగారు. ప్రభుత్వ నిబంధనల మేరకే కూల్చివేతలను చేపట్టామని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేర్రాజు ఈ సందర్భంగా తెలిపారు. పెట్రోల్ పంప్ యజమాని ఫుట్ పాత్ ను ఆక్రమించి వాడుకుంటున్నారని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే ఈ కూల్చివేతలు ఆక్రమణలను తొలగింపును చేపట్టామని తెలిపారు. తార్నాక జంక్షన్ లోని ఈసీఐఎల్ క్రాస్ రోడ్ ఉప్పల్ రోడ్ సైడ్ లో ఉన్న రోడ్డు ఆక్రమణలు తొలగించారు. ప్రజలకు అసౌకర్యంగా కలిగించే ఎలాంటి నిర్మాణాలనైనా అనుమతి లేకుంటే తొలగిస్తామని ఈ సందర్భంగా ఈ పేర్కొన్నారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు లోబడే నిర్మాణాలు చేపట్టాలని అతిక్రమిస్తే కూల్చివేతలు కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు.



# తీవ్ర వాయు కాలుష్యంతో హర్యానాలో పాఠశాలు మూసివేత

## 5వ తరగతి వరకు మూతపడ్డ పాఠశాలలు

**న్యూఢిల్లీ, నవంబర్ 16(తెలంగాణ వీణ):**

ఢిల్లీని వణికించిన తీవ్ర వాయు కాలుష్యం.. ఇప్పుడు హర్యానాకు చేరింది. హర్యానాలో కాలుష్య విధ్వంసం సృష్టించింది. ఈ క్రమంలో అక్కడి ప్రభుత్వం 5వ తరగతి వరకు పాఠశాలలను మూసివేయాలని నిర్ణయించింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు పాఠశాలలు మూతపడనున్నాయి. కేవలం ఆన్‌లైన్ తరగతులు మాత్రమే నిర్వహించనున్నారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ అన్ని జిల్లాల డిప్యూటీ కమిషనర్లకు లేఖ రాసింది. ఢిల్లీ, పరిసర ప్రాంతాలలో తీవ్రమైన ఏక్యూఐ స్థాయిలు.. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 5వ తరగతి వరకు విద్యార్థుల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా ప్రస్తుత పరిస్థితిని సంబంధిత డిప్యూటీ కమిషనర్ అంచనా వేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని లేఖలో పేర్కొన్నారు. ఆన్‌లైన్ తరగతులను నిర్వహించడానికి అవసరమైన మార్గదర్శకాలను జారీ చేశారు.



# మూసీ పైన బీజేపీ నేతలు కొత్త డ్రామాలు మొదలు పెట్టారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మండిపడ్డారు

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

ఈ సందర్భంగా యాదగిగుట్ట పట్టణంలోని తన కార్యాలయంలో మాట్లాడుతూ

మూసి పునరుజ్జీవ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి బీఆర్ఎస్ తో కుట్రలు చేస్తున్నారన్నారు.

మూసి బాధితులతో కలిసి ఒక రోజు రాత్రి ఉంటామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అనటం సిగ్గుగా ఉందని కానీ మూసి మురికి లో అనేక దశాబ్దాలుగా నిరుపేదలు ఉంటున్నారన్నారు.

మురికి కంపు లో ,దోమల మధ్య రోగాల బారిన పడి విధి లేక ప్రజలు అక్కడే నివాసముంటున్నారన్నారు.

మూసి కంపు లో మూడు నెలలు ఉండాలని మా సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్, బీజేపీ నేతలకు ఛాలెంజ్ విసిరారని తెలిపారు.

కిషన్ రెడ్డి మాత్రం ఒక రాత్రి షో చేయడానికి మీడియా ప్రచారం కోసం వెళు_న్నారని..ఒక రాత్రి ఉండి మీరు ఏం సాధిస్తారు. అని ప్రశ్నించారు.

దోమ తెరలు, ఫ్యాన్లు, మాస్కులు లేకుండా ఆరు బయట బీజేపీ నాయకులు నిద్ర పోవాలిని చాలెంజ్ విసిరారు.

మీడియా కోసమే కిషన్ రెడ్డి , బీజేపీ నాయకులు షో చేస్తున్నారన్నారు.

మూసి బాధితులపైన మీకు ఏ మాత్రం ప్రేమ ఉన్నా మూసి పునరుజ్జీవ ప్రాజెక్టు కు సహకరించాలన్నారు

మూసి పునర్జీవం కావాలి కాని ఎవరిని అక్కడి నుంచి ఖాళీ చేయించవద్దని కిషన్ రెడ్డి అర్థం లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు.

సబర్మతి , నమామీ గంగే కార్యక్రమాల కోసం అక్కడ ఎవరిని ఖాళీ చేయించలేదా..? అని ప్రశ్నించారు.

గుజరాత్ లో 40 వేల కుటుంబాలను తరలించారని, మరెందరికో పునరావాసం కల్పించకుండా మోసం చేసిన ఘనత మీది అన్నారు.

కిషన్ రెడ్డి కి ఏ మాత్రం సికింద్రాబాద్, హైదరాబాద్ ప్రజల పైన ప్రేమ ఉన్నా మూసీ ప్రక్షాళన కు సహకరించాలన్నారు

కేంద్రంతో మాట్లాడి మంచి కార్యక్రమానికి నిధులు తీసుకురావాలన్నారు.



బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మాత్రం నదులను ప్రక్షాళన చేయోచ్చు.. లక్షల మంది ని అక్కడి నుంచి ఖాళీ చేయించవచ్చు కానీ తెలంగాణలో మాత్రం మూసి ప్రక్షాళన చేయోద్దా..? ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు.కేవలం రాజకీయాల కోసమే బీజేపీ మూసి పైన రాద్దాంతం చేస్తోందన్నారు

బీఆర్ఎస్, బీజేపీ కలిసి చేస్తున్న కుట్ర ను ప్రజలు అర్థం చేసుకోవాలని . మూసి ప్రక్షాళనకు అడ్డం ఎవరొచ్చినా ఊరుకునేది లేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మండిపడ్డారు.

# మూలం సంతతో పట్టణ వాసుల చెంతకే సహజ ఉత్పత్తులు

**తెలంగాణ వీణ/తార్నాక:**

గ్రామభారతి, సిఎస్ఆర్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం తార్నాకలోని మర్రి కృష్ణా హాల్లో 5వ మూలం సంతను నిర్వహించారు. దీన్లో సుమారు 70 స్టార్లు ఏర్పాటు చేశారు. వీటి ద్వారా సహజ సిద్ధమైన వ్యవసాయ, గోఆధారిత ఉత్పత్తులను, ఖాది వస్త్రాలు, పట్టణ వాసులకు అందుబాటులో ఉంచారు. ప్రకృతి నుంచి అందరూ సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలనేదే ఈ మూలం సంత ప్రధాన ఉద్దేశ్యం అని గ్రామభారతి అధ్యక్షురాలు సూర్యకళ తెలియజేశారు. కావునా పట్టణ వాసులంతా రైతులను, వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న వారందరిని ప్రోత్సహించాలనీ కోరారు.సౌపర్ణిక హెల్త్ అండ్ ఫుడ్ ప్రోడక్ట్ తార్నాక వారు ఏర్పాటు చేసిన మేలేట్ ఇడ్లి రవ్వ,స్నాక్స్, జాంగ్రీ పలురకాల సంపూర్ణ ఆరోగ్య కరమైన తిను బండారాలు ఉన్నాయని నిర్వాహకులు కల్యాణి తెలిపారు.







# లగచర్లలో ఫార్మా కంపెనీ ఏర్పాటు రద్దు చేయాలి

## - ఓయూ జేఏసీ నాయకులు మోతిలాల్ నాయక్ - ఆర్ట్స్ కాలేజీ ఎదుట నిరసన

**తెలంగాణ వీణ/ఓయూ:**

కాంగ్రెస్ అంటే ఇల్లు ఇచ్చేది, భూములు పంచేది అలాంటిది రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పేద గిరిజనుల భూములను బలవంతంగా లాక్కుంటుందని, పేదల ఇళ్లను కూల్చివేస్తున్నారని ఓయూ జేఏసీ నాయకులు మోతిలాల్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల ఘటనలో అమాయక గిరిజనులపై అక్రమంగా కేసులు బనాయించి జైల్లో నిర్బంధించటానికి వ్యతిరేకంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఎదుట శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ లగచర్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ ఫార్మా కంపెనీ కోసం లంబాడా గిరిజనుల భూములు లాక్కోవడం అన్యాయం అన్నారు. ఫార్మా కంపెనీ ఏమైనా ప్రభుత్వ ప్రాజెక్టా అని ప్రశ్నించారు. ప్రైవేట్ ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయడానికి రేవంత్ రెడ్డికి ప్రేమ ఉంటే రెడ్ల భూములను ఇవ్వాలని అన్నారు. ఈ ఘటనలో 90 సంవత్సరాల మహిళపై కూడా దాడి చేయడం ఏమైనా చర్య అని అన్నారు. రాష్ట్రంలో తక్షణమే ఫార్మా కంపెనీలను రద్దు చేయాలి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 12 శాతం ఉన్న గిరిజనుల రిజర్వేషన్లను తొలగించేందుకు ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని అన్నారు. గిరిజన సామాజిక వర్గానికి చెందిన మంత్రిగా ఉన్న సీతక్క ఇటీవల చెంచుల పై జరిగిన దాడి ఘటనలో బాధితులను పరామర్శించి.. లగచర్లలో లంబాడాలపై ప్రభుత్వం, పోలీసులు జరిపిన దాడిని నిరసించకపోవడాన్ని మోతిలాల్ నాయక్ తప్పుపట్టారు. లగచర్లలో ఫార్మా కంపెనీలకు భూములు లాక్కోవడాన్ని



ఉపసంహరించుకోవాలని, లంబాడాలపై పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం వారం రోజుల్లో తగిన సానుకూల నిర్ణయం తీసుకోకపోతే యావత్తు దేశమంతా లగచర్ల వైపు చూసేలా చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు.

# కుమ్మరి కుండల తయారీ..

**తెలంగాణ వీణ/తార్నాక:**

మర్రి కృష్ణ ఫంక్షన్ హాల్ లో ఈరోజు కుమ్మరి కుండల ఎలక్ట్రిక్ సారి ఎలా పనిచేస్తుంది అని అడిగి తెలుసుకున్న కుమ్మరి సంఘం గ్రేటర్ హైదరాబాద్ నాయకులు మల్లి కంటి వీరన్న రజక సంఘం నాయకులు కొన్ని సంపత్ కేదార్ సందర్శించారు




# చలో బాసర బీ ఏబీవీపీ నాయకుల ముందస్తు అరెస్టులు:-

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు , ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పృథ్వీ తేజ %ü% ఏబీవీపీ స్టేట్ జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నీ పోలీసులు ట్రెయిన్ లోకి చొరబడి మరి అరెస్ట్ చేశారు బాసర ఐ ఐ ఐ టి విద్యార్థి ఆత్మహత్యతో పాటు వరుస ఆత్మహత్యలపైన విచారణ జరిపించి బాద్యులపైన కఠిన చర్యలు తీసుకోవాలి, ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బందిని నియామకం చేసి యూనివర్సిటీని కాపాడాలి, బందీఖానాను తలపిస్తున్న బాసర ఐ ఐ టి లో విద్యార్థులకు స్వేచ్ఛ కల్పించాలి, విద్యార్థులకు నాణ్యమైన విద్య , వసతులు అందించాలని తలపెట్టిన చలో బాసర , IIIT బాసర ముందు ధర్నా నేపథ్యంలో అరెస్ట్ చేశారు









# మూసి బాధితుల బస్తీలో బస..

## మూసి బాధితులకు అండగా ఉంటాం..- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్

**తెలంగాణ వీణ/నాచారం:**

మూసి బాధితులకు అండగా వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం కొరకు. రామంతపూర్ మూసి బాధితుల బస్తీలో బస చేయటానికి, బస్తీ వాసులతో కలిసి పర్యటిస్తున్న ఉప్పల్ బిజెపి మాజీ శాసనసభ్యుడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ . జిల్లా అధ్యక్షుడు ఎస్ మల్లారెడ్డి , స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి బిజెపి సీనియర్ నాయకులు బాలచందర్ ,నాచారం నాయకులు జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, యాక్టివ్ మెంబర్షిప్ ఇంచార్జ్ నవీన్ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, గంధ మల్ల గోపి, క్రాంతి కుమార్ స్థానిక ప్రజల తో కలసి పర్యటన ప్రారంభం, రాత్రి అక్కడే బస ఉదయం తో కార్యక్రమం పూర్తి.






# మూసీ మే లూటో ఢిల్లీ మే బాటో

## ఇక్కడ సొమ్మంత ఢిల్లీకి దోచిపెడుతున్న సీఎం రేవంత్

## తుమ్మితే ఊడిముక్కు సీఎం రేవంత్ పదవి

**హైదరాబాద్, నవంబర్ 16 (తెలంగాణ వీణ): హైదరాబాద్ :**

మూసీ మే లూటో ఢిల్లీ మే బాటో అనే విధంగా ఉన్నది కాంగ్రెస్ నేతల తీరు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సీఎం కుర్చీ ఉండాలంటే ఢిల్లీకి మూటలు పంపాలి.. అందుకే మూసీలో డబ్బులు లూటీ చేసి, బ్యాగులు ఢిల్లీకి పంపుతున్నాడని కేటీఆర్ విమర్శించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటింది. ఢిల్లీ వాళ్లకు కోపం వస్తే పదవి ఎప్పుడు ఊడుతుందో తెలియదు. రాహుల్ గాంధీకి డబ్బులు కావాలి. ప్రియాంక గాంధీ కూడా ఉన్నారు. వాళ్లకు డబ్బులు పంచాల్సిందే. అందుకే మూటలు పంపే పనిలో ఉన్నారని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో పదేళ్లలో భారీగా భూముల ధరలు పెరిగాయి. అప్పుడు మేము పారదర్శకంగా భూముల వేలం వేస్తే ఒక ఎకరాకు వందకోట్లు పోయింది. అప్పుడు కూడా అందులో స్కాం ఉందని రేవంత్ రెడ్డి ఆరోపణలు చేశాడు. ఓఆర్ఆర్ లీజును ఒక సంస్థకు రూ. 7 వేల కోట్లకు ఇస్తే లక్ష కోట్లు వచ్చేదాన్ని రూ. 7 వేల కోట్లే ఇచ్చారన్నాడు. మరీ ఇప్పుడు మున్సిపల్ మినిస్టర్ నువ్వే కదా? ఆ టెండర్ రద్దు చేసి రూ. లక్ష కోట్లు తీసుకురా. నేను కోకాపేట భూముల్లో అవినీతి చేశానని అన్నావ్. విచారణ జరుపు. తప్పు చేస్తే శిక్ష వేయ్ అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.

# తెలుగు చిత్రసీమలో ట్రెండ్ సెట్టర్

## తనకుతానే పోటీగా ఎదిగిన మహోన్నతుడు కృష్ణ

## మరణించి రెండేళ్లయినా ఆయన జ్ఞాపకాలు పదిలం

**హైదరాబాద్,నవంబర్16(తెలంగాణ వీణ):**

తెలుగు చిత్రసీమలో సూపర్‌స్టార్‌గా పేరున్న నటశేఖ కృష్ణ రణించి రెండేళ్లు పూర్తయ్యాయి. 2022 నవంబర్ 15న పరమపదించారు. ఆయన ఓ ట్రెండ్ సెట్టర్‌గా పేరు సంపాదించారు. తెలుగు చలనచిత్ర సీమలో ఎందరో నటులు, సాంకేతిక నిపుణులు, దర్శకులు, నిర్మాతలు తమదైన ముద్ర వేశారు. వారంతా చిత్రరంగం అభివృద్ధికి దోహదపడ్డారు. చిత్రరంగం నుంచి కూడా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు దక్కాయి. అనుబంధ రంగాల్లో ఎందరో ఉపాధి పొందు తున్నారు. ఇలా ఆనాటి నుంచినేటి వరకు చిత్రసీమ అంచెలంచెలుగా ఎదుగుతూ వస్తోంది. ఈ క్రమంలో తమిళనాట స్థిరపడ్డ చిత్రరంగాన్ని హైదరాబాద్‌కు రప్పించే ప్రయత్నంలో అనేకానేకమంది కృషి చేశారు. ఆనాటి సిఎం చెన్నారెడ్డి పట్టుబట్టి వారిని హైదరాబాద్ రప్పించే ప్రయత్నం చేశారు. వారు ఇళ్లు కట్టుకోవడానికి, స్టూడియోలు కట్టుకోవడానికి స్థలాలు ఇచ్చి ప్రోత్సహించారు. ఈ క్రమంలో చిత్రరంగంలో తనదైన ముద్ర వేసిన కృష్ణ కూడా హైదరాబాద్‌లో పద్మాలయా స్టూడియోస్ నిర్మాణం చేపట్టారు. అలాగే సినిమా రంగంలో ప్రత్యేకించి తనదైన ముద్రవేశారు. ఓ రకంగా చెప్పాలంటూ కృష్ణ సినిమా రంగంలో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచారు. ఇలా ఓతరానికి చెందిన నటుడిగా కృష్ణ నిలిచారు. అంతే గాకుండా అందరివాడుగా పేరు తెచ్చుకున్నాడు. తొలి 70 ఎంఎం చిత్రం, తొలి జేమ్స్ బాండ్ చిత్రం, తొలి కౌబాయ్ చిత్రం, తొలి ఫుల్ స్కోప్ చిత్రం, తొలి ఈస్ట్ మాన్ కలర్, తొలి డీటీయస్ సినిమా.. ఇలా చెప్పుకుంటే పోతే కృష్ణ సినీప్రస్థానం లో ఎన్నో ప్రయోగాలు చేశారు. సాంకేతికతను అందిపుచ్చుకుని ఇండస్ట్రీలో నూతన ఒరవడికి ఆద్యుడిగా నిలిచిపోయారు. ఇవాళ ఈ ప్రయోగాలన్నీ కూడా చిత్రరంగంలో పెను మార్పులకు కారణం అయ్యాయి. ఎన్నెన్నో ప్రయోగాలకు తానే ముందు నిలిచిన కారణంగా మరెందరో కృష్ణను అనుకరించారు. అంతే గాకుండా ప్రత్యేకించి అభిమానులను సంపాదించుకున్నారు. ఇకపోతే కృష్ణలో మరో ప్రత్యేక గుణం ఉంది. సినిమా ప్రివ్యూ చూశాక అది ఆడుతుందో లేదో ఇట్టే చెప్పేశావారట. అందుకే మహేశ్ బాబు తన సినిమాల ఆడుతుందా లేదా అన్నది తండ్రి చెప్పాకనే విడుదల చేశారని అంటుంటారు. కృష్ణకు సినిమా నాడి బాగా తెలుసు. ఏ సమయంలో ఏ సినిమా తీస్తే ఆడుతుందో కూడా తెలుసు. ఎంచుకున్న కథలను కాలనుగుణంగా విడుదల చేసేవారు. ఎంచుకున్న కథలు, సినిమాల నిర్మాణంలో వేదం,ఎందరినో ఆదుకున్న మంచి మనసు కారణంగానే ఆయనొక సూపర్ స్టార్ కాగలిగారు. హీరో కృష్ణగా దాదాపు నాలుగు దశాబ్దాలు వెండితెరను ఏలినప్పటికీ ఎవరికీ ఎలాంటి పోటీ కాలేదు. తనకుతానే పోటీ అన్న విధంగా చిత్రరంగంలో ఎదిగారు. అలా కృష్ణ తెలుగు సినీ పరిశ్రమకు స్ఫూర్తిదాయక సేవలు అందించారనే చెప్పాలి. సూపర్‌స్టార్‌గా అభిమానుల గుండెల్లో చెరగని ముద్రవేసిన ఆయన సినీ ప్రస్థానం సాహసమే ఊపిరిగా.. ధైర్యమే ఆయుధంగా సాగింది. పౌరాణికం, సాంఘికం, జానపదం, జేమ్స్‌బాండ్ చిత్రాల్లోనే కాదు చారిత్రక నేపథ్య కలిగిన చిత్రాలను సైతం తెరకెక్కిం చారు. వెండితెరపై కృష్ణ సృష్టించిన సంచలనాలకు కొదవలేదు. చాలా తక్కువ సమయంలో ఎక్కువ సినిమాలు చేయడం కూడా కృష్ణకే చెల్లింది. అలా ఏడాదికి పదికి పైగా సినిమాలు చేసేవారు. ఒక ఏడాది 17 సినిమాల్లో నటించారు. 9 ఏళ్లలో అన్ని పాత్రలు కలుపుకుని 100 సినిమాలు చేశారు. వందవ సినిమాగా వచ్చిన 'అల్లూరి సీతారామరాజు' చలనచిత్రరంగంలో ఓ ప్రభంజనం సృష్టించింది. అప్పటివరకు కృష్ణ నటించిన చిత్రాలన్నీ ఒక ఎత్తయితే,ఈ సినిమా ఒక్కటీ మరో ఎత్తు. సంభాషణలు పలికే తీరు, హావభావాలు ప్రదర్శించే విధానం, ఆహార్యం వంటి విషయాల్లో ఆయన తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ అశేష అభిమానులకు దగ్గర చేసింది. 'మోసగాళ్లకు మోసగాళ్లు'తో ఆ లోటును తీర్చేశారు కృష్ణ. అప్పట్లోనే ఈ చిత్రం పాన్ ఇండియా చిత్రంగా పలు భాషల్లో విడుదలైంది. ఇంగ్లీషులో సంచలనం సృష్టించిన మెకానస్ గోల్డ్ చిత్రం స్ఫూర్తితో దీనిని తెరకెక్కించిన తీరు ఇప్పటివీ వండరే. అప్పుడే ఈస్ట్‌మన్ కలర్‌లో దీనిని నిర్మించిన ఘనత కృష్ణకు మాత్రమే దక్కింది.ఇకపోతే గూఢచారి సినిమాలను కూడా తెలుగుసీమకు పరిచయం చేశారు. క్రైమ్ అండ్ థ్రిల్లర్ జోన్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా కృష్ణ సినిమాలు నిలిచేవి. అప్పటివరకు సాగుతున్న ఒరవడిని అధిగమించి తన సినిమాల్లో వైవిధ్యం చూపించేందుకు ఎంతటి సాహసమైనా చేసేవారు. అలా 'కొల్లేటి కాపురం' సినిమాతో తెలుగు తెరకు ఆర్.ఓ సాంకేతికతనకు పరిచయం చేశారు. 'గూడుపుఠాణి' చిత్రాన్ని మొదటి ఆర్ డబ్ల్యు కలర్‌తో తీశారు. తొలి తెలుగు ఫ్యూజీ కలర్ చిత్రం 'భలే దొంగలు'. తొలి 70 ఎంఎం సినిమా 'సింహాసనం'. స్టీరియోఫోనిక్ 6 ట్రాక్ సాంకేతికతతో సౌండ్ టెక్నాలజీ వాడిన తొలి సినిమా ఇది. తొలి ఫుల్‌స్కోప్ చిత్రం 'అల్లూరి సీతారామరాజు'. కృష్ణ నటించిన మల్టీస్టారర్ రికార్డును ఇంతవరకు ఎవరూ అందుకోలేకపోయారు. తన తరం నటులతో మొదలైన ఆయన మల్టీస్టారర్ ప్రస్థానం తన తరువాతి తరం నటులతో కూడా కొనసాగింది. 'మల్టీస్టారర్ మూవీ అంటే ఇలా ఉండాలి' అన్న మార్క్‌ను క్రియేట్ చేశారు. కెరీర్ మొత్తంలో 50 మల్టీస్టారర్స్ చేశారు. కృష్ణ తొలిసారి దర్శకత్వం వహించిన సినిమా 'సింహాసనం'. కుటుంబ బంధాలు, ఆత్మీయత, రక్తసంబంధాలు మేళవించిన సినిమాల్లో ఆయన నటించారు అనడం కంటే జీవించారు.ఇలా అనేకానేక వైవిధ్యమైన పాత్రలతో ముందుకు వచ్చారు కనుకనే కృష్ణకు అభిమానులు ఎక్కువ.



# ఉత్తర్‌ప్రదేశ్ రోడ్డు ప్రమాదం


## నవదంపతులతో

## మరో

## ఐదుగురు మృతి

**బిజ్నోర్, నవంబర్ 16 (తెలంగాణ వీణ):**

ఉత్తరప్రదేశ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో నవ దంపతులు మృతిచెందారు. వారితో పాటు ఆటోలో ప్రయాణిస్తున్న మరో అయిదు మంది ఆ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఓవర్ టేకింగ్ చేస్తున్న సమయంలో.. ఆటోను కారు ఢీకొన్నది. కారు ఢీకొన్న తర్వాత.. సమీపంలో ఉన్న విద్యుత్త స్తంభాన్ని ఆటో ఢీకొట్టింది. శనివారం తెల్లవారుజామున రెండు గంటలకు ఈ ప్రమాదం జరిగింది. డెహ్రాడూన్-నైనిటాల్ హైవేపై ఈ ఘటన జరిగినట్లు పోలీసులు చెప్పారు. కారు వేగంగా ఢీకొట్టడంతో.. ఆటోరిక్షాలో ఉన్న ప్రయాణికులు ఒక్కసారిగా కిందపడి పోయారు. ఆటోలో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు అక్కడికక్కడే మృతిచెందారు. డ్రైవర్ అజాబ్ సింగ్ ను ఆస్పత్రిని తీసుకెళ్తుండగా అతను ప్రాణాలు కోల్పోయాడు. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు గాయపడ్డారు. మృతదేహాలను పోస్టుమార్టమ్‌కు పంపినట్లు ఎస్పీ అభిషేక్ తెలిపారు.



G9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్ , తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024









తెలంగాణ వీణ

17 ఆదివారం నవంబర్ 2024

# క్రీడలు



## తుది జట్టులో నితీశ్‌కు ఛాన్స్ ఇవ్వండి: రవిశాస్త్రి

సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాజయాన్ని చవిచూసిన భారత్ మరో టెస్టు సిరీస్ సమరానికి సిద్ధమవుతోంది. నవంబర్ 22 నుంచి ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ ఆడనుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (2024-25)లో టీమిండియాకు ఇదే చివరి సిరీస్. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలంటే రోహిత్ సేన ఈ సిరీస్ అత్యంత కీలకం. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కనీసం 4-0తో విజయం సాధిస్తే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడకుండా భారత్ ఫైనల్‌కు చేరుకోగలదు. మరోవైపు ఆస్ట్రేలియాకు కూడా ఈ సిరీస్ ఎంతో కీలకం కానుంది. శ్రీలంక సిరీస్‌తో కలిపి ఆడాల్సిన ఏడు మ్యాచ్‌ల్లో అయిదు విజయాలు సాధించాల్సి ఉంది. దీంతో సిరీస్ హోరాహోరీగా సాగడం ఖాయంగా అనిపిస్తోంది. అయితే గత రెండు ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ విజయఢంకా మోగించినప్పటికీ, ప్రస్తుతం ఫేవరేట్‌గా బరిలోకి దిగుతున్నప్పటికీ.. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని అందుకోవాలంటే భారత్ తీవ్రంగా శ్రమించాల్సిందే. టాస్, తుది జట్టు ఎంపిక నుంచి ఫీల్డింగ్ మోహరింపు వరకు పదునైన వ్యూహాలతో బరిలోకి దిగాల్సి ఉంది. అయితే ఈ క్రమంలో టీమిండియా మేనేజ్మెంట్‌కు తుదిజట్టు ఎంపిక గురించి మాజీ కోచ్ రవిశాస్త్రి కీలక సూచనలు చేశాడు. కోచ్‌గా ఆస్ట్రేలియా పర్యటనలో కంగారూలను ఓడించిన అనుభవం రవిశాస్త్రికి ఉంది. అయితే ఈ ప్రముఖ వ్యాఖ్యాత.. రోహిత్ గైర్హాజరీ అయితే భారత తుదిజట్టు ఎంపిక ఎలా ఉండాలో వివరించాడు. ఆస్ట్రేలియాలో ఇండియా-ఏ తరఫున అభిమన్యు ఈశ్వరన్ నిరాశపరిచాడని, రోహిత్ గైర్హాజరీలో ఈ యువ ప్లేయర్‌ను ఓపెనర్‌గా పంపవద్దని చెప్పాడు. గత పర్యటనలో ఓపెనర్‌గా అనుభవం ఉన్న శుభ్‌మన్ గిల్‌ను యశస్వీ జైస్వాల్‌కు తోడుగా బరిలోకి దించాలని సూచించాడు. కేఎల్ రాహుల్‌ను వన్‌డౌన్‌లో పంపాలని రవిశాస్త్రి తెలిపాడు. ఫామ్, పరుగులను లెక్కలోకి తీసుకోకుండా కాళ్ల కదలికలు, టెక్నిక్ ఆధారంగా మూడో స్థానంలో రాహుల్‌కు అవకాశం ఇవ్వాలని అన్నాడు. ఆ తర్వాతి బ్యాటింగ్ ఆర్డర్‌లో విరాట్ కోహ్లి, రిషభ్ పంత్, ధ్రువ్ జురెల్‌ను వరుసగా పంపించాలని పేర్కొన్నాడు. ఇండియా-ఏ తరఫున అదరగొట్టిన ధ్రువ్ జురెల్‌ను స్పెషలిస్ట్ బ్యాటర్‌గా తుదిజట్టులో సెలక్ట్ చేయాలని వెల్లడించాడు. కేవలం ఒక్క స్పిన్నర్‌ను మాత్రమే తీసుకోవాలని, అలాగే పేస్ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డికి ప్లేయింగ్-11లో అవకాశం ఇవ్వాలని సూచించాడు.

## ఛాంపియన్స్ ట్రోఫీ టూర్ షెడ్యూల్ మార్పు



వచ్చే ఏడాది జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీ టూర్ షెడ్యూల్‌లో ఐసీసీ మార్పులు చేసింది. ట్రోఫీ టూర్‌ను పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లో నిర్వహించడంపై భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో.. గ్లోబల్ బాడీ ఆఫ్ క్రికెట్ పీఓకేను చేర్చని సవరించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది. ట్రోఫీ టూర్ ఇప్పుడు కరాచీ, రావల్పిండి, ఇస్లామాబాద్, ఖైబర్ పఖ్తుంక్వాలో జరుగనుంది. తాజాగా.. ఐసీసీ పురుషుల ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఐసీసీ తన 'గ్లోబల్ ట్రోఫీ టూర్'ని శనివారం ప్రకటించింది. ఇస్లామాబాద్‌లో టూర్ ప్రారంభం కానుందని ఐసీసీ పేర్కొంది.ట్రోఫీ టూర్ పాకిస్తాన్ రాజధాని నవంబర్ 16న ఇస్లామాబాద్‌లో ప్రారంభం కానుంది. నవంబర్ 17న తక్షిలా, ఖాన్‌పూర్.. నవంబర్ 18న అబోటాబాద్, నవంబర్ 19న ముర్రే, నవంబర్ 20న నథియా గలీ, నవంబర్ 22 నుండి 25న కరాచీలో ముగుస్తుంది. అంతకుముందు.. నవంబర్ 14న పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) స్కర్డు, ముర్రీ, హుంజా, ముజఫరాబాద్ వంటి నగరాలలో ట్రోఫీ నిర్వహిస్తుందని ప్రకటించింది. కాగా.. భద్రతా సమస్యలపై టీమిండియా పాకిస్తాన్‌కు వెళ్లడం లేదన్న సంగతి తెలిసిందే..

ట్రోఫీ టూర్ యొక్క ముఖ్య తేదీలు:

16 నవంబర్ - ఇస్లామాబాద్, పాకిస్తాన్
17 నవంబర్ - తక్షిలా మరియు ఖాన్పూర్, పాకిస్తాన్
18 నవంబర్ - అబోటాబాద్, పాకిస్తాన్
19 నవంబర్- ముర్రే, పాకిస్తాన్
20 నవంబర్- నథియా గాలి, పాకిస్థాన్
22 - 25 నవంబర్ - కరాచీ, పాకిస్తాన్
26 - 28 నవంబర్ - ఆఫ్ఘనిస్తాన్
10 - 13 డిసెంబర్ - బంగ్లాదేశ్
15 - 22 డిసెంబర్ - దక్షిణాఫ్రికా
25 డిసెంబర్ - 5 జనవరి - ఆస్ట్రేలియా
6 - 11 జనవరి - న్యూజిలాండ్
12 - 14 జనవరి - ఇంగ్లండ్
15 - 26 జనవరి - భారతదేశం
27 జనవరి - ఈవెంట్ ప్రారంభం- పాకిస్తాన్

## తొలి టెస్టుకు శుభ్‌మన్ గిల్ దూరమయ్యే అవకాశాలు



సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాజయాన్ని చవిచూసిన భారత్ మరో టెస్టు సిరీస్ సమరానికి సిద్ధమవుతోంది. నవంబర్ 22 నుంచి ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ ఆడనుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (2024-25)లో టీమిండియాకు ఇదే చివరి సిరీస్. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలంటే రోహిత్ సేన ఈ సిరీస్ అత్యంత కీలకం. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కనీసం 4-0తో విజయం సాధిస్తే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడకుండా భారత్ ఫైనల్‌కు చేరుకోగలదు. మరోవైపు ఆస్ట్రేలియాకు ఈ సిరీస్ ఎంతో కీలకం కానుంది. శ్రీలంక సిరీస్‌తో కలిపి ఆడాల్సిన ఏడు మ్యాచ్‌ల్లో అయిదు విజయాలు సాధించాల్సి ఉంది. దీంతో సిరీస్ హోరాహోరీగా సాగడం ఖాయంగా అనిపిస్తోంది. అయితే ప్రాక్టీస్‌లో భారత ఆటగాళ్లకు వరుసగా గాయాలవుతున్నాయి. సిరీస్ ఆరంభం కాకముందే ఏకంగా ముగ్గురు స్టార్ ప్లేయర్లు గాయపడ్డారు. కేఎల్ రాహుల్, విరాట్ కోహ్లిలకు గురువారం గాయాలైన విషయం తెలిసిందే. తాజాగా ఆ జాబితాలో శుభ్‌మన్ గిల్ కూడా చేరాడు.శుభ్‌మన్ గిల్ బొటనవేలు ఫ్రాక్చర్ అయ్యింది. స్లిప్‌లో క్యాచ్ పడుతుండగా గాయపడ్డాడు. స్కానింగ్ అనంతరం గిల్‌కు తీవ్రమైన గాయం అయినట్లు తెలుస్తోంది. నవంబర్ 22 నుంచి పెర్త్ వేదికగా జరగనున్న తొలి టెస్టుకు అతను దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. "మ్యాచ్ సిమ్యులేషన్‌లో ఫీల్డింగ్ చేస్తుండగా శుభ్‌మన్ గిల్ బొటనవేలుకు గాయమైంది. వైద్యసిబ్బంది సూచనల మేరకు స్కానింగ్ చేయగా బొటనవేలు ఫ్రాక్చర్ అయినట్లు తెలిసింది. తొలి టెస్టుకు అందుబాటులో ఉండటం దాదాపు కష్టమే. రెండో టెస్టు ప్రారంభ సమయానికి మాత్రం పూర్తిగా కోలుకోగలడు" అని సంబంధిత వర్గాలు తెలిపాయి.అంతకుముందు కేఎల్ రాహుల్ గాయపడిన విషయం తెలిసిందే. ప్రసిధ్ కృష్ణ వేసిన బంతికి రాహుల్ మోచేతికి గాయమైంది. నొప్పి తీవ్రత, సుదీర్ఘ సిరీస్ షెడ్యూల్‌ను దృష్టిలో పెట్టుకొని కేఎల్ రాహుల్ మైదానాన్ని వీడాడు. మరోవైపు విరాట్ కోహ్లికి కూడా గాయమైందని ఆస్ట్రేలియా మీడియా పేర్కొంది. అంతేగాక మిస్టరీ గాయం కోసం కోహ్లి స్కానింగ్‌కు కూడా వెళ్లాడని రాసుకొచ్చింది. అయితే కోహ్లి బాగున్నాడని, అతని విషయంలో ఎలాంటి ఆందోళన అవసరం లేదని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.కాగా, వ్యక్తిగత కారణాలతో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ పెర్త్ టెస్టుకు దూరమవుతున్నాడని ప్రచారం సాగుతున్న వేళ కీలక ఆటగాళ్లు గాయాలపాలవ్వం టీమిండియా శిబిరంలో ఆందోళన కలిగిస్తోంది. రోహిత్ స్థానంలో కేఎల్ రాహుల్ బదులుగా గిల్‌ను ఓపెనర్‌గా పంపాలని సూచనలు వస్తున్న వేళ.. గిల్‌కు గాయమవ్వడం గమనార్హం. అయితే గురువారమే రితికా పండంటి మగబిడ్డక జన్మనివ్వడంతో రోహిత్ తొలి టెస్టుకు అందుబాటులో ఉండే అవకాశమూ ఉంది.

ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ షెడ్యూల్

**నవంబర్ 22-26: తొలి టెస్టు- పెర్త్ (ఉదయం 7.30)**

**డిసెంబర్ 06-10: రెండో టెస్టు (డే/నైట్)- అడిలైడ్ (ఉదయం 9.30)**

**డిసెంబర్ 14-18: మూడో టెస్టు- బ్రిస్బేన్ (ఉదయం 5.50)**


**డిసెంబర్ 26-31: నాలుగో టెస్టు- మెల్‌బోర్న్ (ఉదయం 5 గంటలకు)**

**జనవరి 03-08: అయిదో టెస్టు- సిడ్నీ (ఉదయం 5 గంటలకు).**

## ధోని ప్రారంభించిన సంప్రదాయాన్ని కొనసాగించిన సూర్యకుమార్

దక్షిణాఫ్రికాతో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో భారత క్రికెట్ జట్టు 135 పరుగుల తేడాతో విజయం సాధించి సిరీస్‌ను 3-1తో కైవసం చేసుకుంది. టీ20 ఫార్మాట్‌లో టీమిండియా సాధించిన అతిపెద్ద విజయాల్లో ఇదొకటి. టీమ్ ఇండియా ఈ విజయంలో సంజూ శాంసన్, తిలక్ వర్మ, అర్ష్‌దీప్ సింగ్ అద్భుత ప్రదర్శన చేశారు. దక్షిణాఫ్రికాతో జరిగిన 4వ టీ20 మ్యాచ్‌లో సంజూ శాంసన్, తిలక్ వర్మ, అర్ష్‌దీప్ సింగ్‌లు టీమిండియా విజయంతో మెరిశారు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఖాతా తెరవకుండానే అవుట్ అయిన తర్వాత, దక్షిణాఫ్రికాతో జరిగిన నాలుగో %u%20 మ్యాచ్‌లో సంజూ శాంసన్ బలమైన పునరాగమనం చేసి 109 పరుగులతో అజేయ ఇన్నింగ్స్ ఆడాడు. టీ20 క్రికెట్‌లో సంజూ శాంసన్‌కి ఇది మూడో సెంచరీ. సంజూ శాంసన్ మాత్రమే కాదు, తిలక్ వర్మ కూడా 120 పరుగుల బలమైన ఇన్నింగ్స్ ఆడారు. వీరిద్దరి విధ్వంసకర బ్యాటింగ్‌తో టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో కేవలం 1 వికెట్ నష్టానికి 283 పరుగుల భారీ స్కోరు సాధించింది. దీంతో దక్షిణాఫ్రికా జట్టు 18.2 ఓవర్లలో 148 పరుగులకే పరిమితమై భారత్ 135 పరుగుల తేడాతో విజయం సాధించింది. అయితే.. సూర్యకుమార్ యాదవ్ మహేంద్ర సింగ్ ధోని ప్రారంభించిన సంప్రదాయాన్ని కొనసాగించి జట్టులోని ఇద్దరు సరికొత్త ఆటగాళ్లకు ట్రోఫీని అందజేసాడు. మహీ తన కెప్టెన్సీలో చాలా సంవత్సరాల క్రితం ఈ ట్రెండ్‌ను ప్రారంభించాడు. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా తర్వాత ఇప్పుడు సూర్యకుమార్ యాదవ్ కూడా దీనిని ముందుకు తీసుకువెళుతున్నాడు. సౌతాఫ్రికాలో సిరీస్ గెలిచిన తర్వాత సూర్య ట్రోఫీని రమణదీప్ సింగ్, విజయ్‌కుమార్ వ్యాషాక్‌లకు అందజేశాడు. రమణదీప్‌కు సిరీస్‌లోని చివరి రెండు మ్యాచ్‌లు ఆడే అవకాశం లభించింది. అయితే విజయ్‌కుమార్ ఈ సిరీస్‌లో అరంగేట్రం చేయలేకపోయాడు. టీమిండియా విజయోత్సవ వేడుకకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.






## నా బేసిక్స్‌ను కొనసాగిస్తూ ప్రశాంతంగా బ్యాటింగ్ చేశాను

### తెలుగు కుర్రాడు తిలక్ వర్మ

జొహానెస్‌బర్గ్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన ఆఖరి టీ20లో భారత్ ఘన విజయం సాధించింది. 135 పరుగుల తేడాతో నెగ్గి నాలుగు టీ20ల సిరీస్‌ను 3-1తో కైవసం చేసుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో వికెట్ నష్టానికి 283 పరుగుల భారీ స్కోరు చేసింది. తిలక్ వర్మ (120 నాటౌట్‌బీ 47 బంతుల్లో, 9 ఫోర్లు, 10 సిక్సర్లు), సంజు శాంసన్ (109 నాటౌట్‌బీ 56 బంతుల్లో, 6 ఫోర్లు, 9 సిక్సర్లు) అజేయ శతకాలతో విధ్వంసం సృష్టించారు. అభిషేక్ శర్మ (36బీ 18 బంతుల్లో, 2 ఫోర్లు, 4 సిక్సర్లు) పరుగులు చేశాడు. సిపామ్లా (1/58) ఒక్క వికెట్ తీశాడు. అనంతరం కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 18.2 ఓవర్లలో 148 పరుగులకే కుప్పకూలింది. హెన్రిచ్ క్లాసెస్ (43బీ 29 బంతుల్లో, 3 ఫోర్లు, 2 సిక్సర్లు), డేవిడ్ మిల్లర్ (36బీ 27 బంతుల్లో, 2 ఫోర్లు, 3 సిక్సర్లు) టాప్ స్కోరర్లు. భారత బౌలర్లలో అర్షదీప్ సింగ్ (3/20) మూడు వికెట్లు, వరుణ్ చక్రవర్తి (2/42), అక్షర్ పటేల్ (2/6) చెరో రెండు వికెట్లు, హార్దిక్, రమన్‌దీప్, రవి బిష్ణోయ్ తలో వికెట్ తీశారు. తెలుగు కుర్రాడు తిలక్ వర్మకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు దక్కింది. అయితే వరుస సెంచరీలతో చెలరేగుతున్న తిలక్ శతక సంబరాలు భిన్నంగా ఉన్నాయి. సాధారణంగా ప్రతి ప్లేయర్ సెంచరీ తర్వాత హెల్మెట్, బ్యాటుతో అభిమానులకు అభివాదం చేస్తుంటాడు. మరికొందరు ఆటగాళ్లు ఆవేశంగా, ప్రత్యేకమైన మార్క్‌లతో సెలబ్రేషన్స్ చేస్తుంటారు. కానీ తిలక్ వర్మ ఆవేశంగా సంబరాల అనంతరం, ఒక చేతిని తన చెవి వద్ద, మరో చేతిని ఆకాశం వైపు చూస్తూ సెలబ్రేషన్స్ చేశాడు. అలా ఎందుకు చేశాడో మ్యాచ్ అనంతరం తిలక్ వివరించాడు."గతేడాది ఇదే మైదానంలో తొలి బంతికే డకౌటయ్యాను. ఇక ఈ ఇన్నింగ్స్ జట్టుకు, సిరీస్ సాధించడానికి ఎంతో కీలకంగా మారింది. గత మ్యాచ్‌లో తగ్గట్లుగానే నా బేసిక్స్‌ను కొనసాగిస్తూ ప్రశాంతంగా బ్యాటింగ్ చేశాను. అయితే దక్షిణాఫ్రికాలోని సవాలైన పరిస్థితుల్లో వరుసగా రెండు సెంచరీలను ఊహించలేదు. ఈ ఫీలింగ్‌ను మాటల్లో చెప్పలేకపోతున్నాను. దేవునికి, కెప్టెన్ సూర్యకు కృతజ్ఞతలు చెప్పాలి. ఇక సెలబ్రేషన్స్ గురించి చెప్పాలంటే.. గత కొన్ని నెలల్లో గాయానికి గురయ్యాను. కానీ దేవునిపై, నా ప్రక్రియపై విశ్వాసాన్ని ఉంచి కొనసాగించాను. అందుకే భగవంతునికి అంకితమిచ్చేలా సంబరాలు చేశాను" అని తిలక్ వర్మ పేర్కొన్నాడు.





# నవ్వుతో హద్దులు చెరిపేయ్యాలి... శ్రీలీల



పుష్ప 2'లో ఐటమ్ సాంగ్‌కి శ్రీలీల 5కోట్ల రెమ్యునరేషన్ తీసుకుంటున్నదని ఫిల్మ్ వర్గాల్లో టాక్. ఆమె డ్యాన్సింగ్ టాలెంట్‌కి అదేం పెద్ద ఎక్కువ కాదని శ్రీలీల అభిమానులు సోషల్ మీడియా వేదికగా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే.. 'ది వైల్డ్ చైల్డ్' పేరుతో శ్రీలీల సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటోషూట్ ప్రస్తుతం తెగ వైరల్ అవుతున్నది. ఇది కేవలం ముఖ హావభావాలకు సంబంధించిన ఫొటోషూట్ కావడం విశేషం. ఈ ఫొటోషూట్‌లో శ్రీలీల తన అందమైన కళ్లను, అంతకంటే అందమైన తన నవ్వునూ ఎలియేట్ చేస్తూ తెగ సందడి చేసింది. 'అందంగా నవ్వాలి.. హద్దులు చెరిపేయాలి.. వాలుగా చూడాలి.. కవ్వింతగా కనుసైగ చేయాలి..' ఇలా కొటేషన్స్ ఇస్తూ.. దానికి తగ్గట్టు క్లోజ్ ఎక్స్‌ప్రెషన్స్‌తో శ్రీలీల కనిపించిన తీరుకు అభిమానులు ఫిదా అయిపోతున్నారు. ఇక శ్రీలీల సినిమాల విషయానికొస్తే.. ఆమె ఐటమ్ నంబర్ చేసిన 'పుష్ప 2' వచ్చే నెల 5న విడుదల కానుంది. అదే నెల 25న క్రిస్మస్ కానుకగా నితిన్ 'రాబిన్‌హుడ్'తో ప్రేక్షకులను పలకరించ నుంది శ్రీలీల. ఇక రవితేజ 'మాస్ జాతర' ఎలాగూ ఉంది. పవన్‌కల్యాణ్ 'ఉస్తాద్

# మలయాళ దర్శకుడికి ఓకే చెప్పిన నాని

ప్రస్తుతం 'హిట్ 3' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు నాని. ఈ సినిమా తర్వాత శ్రీకాంత్ ఓదెల సినిమా ఉంటుంది. ఆ తర్వాత సుజిత్ సినిమా. ఇలా క్షణం తీరిక లేకుండా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నారు నాని. ఇంత బిజీలో కూడా ఆయన మరో దర్శకుడి కథకు ఓకే చెప్పినట్టు ఫిల్మ్ వర్గాల సమాచారం. ఆ దర్శకుడి పేరు విపిన్ దాస్. మలయాళంలో 'జయ జయ జయ హే', 'గురువాయూర్ అంబలనడయిల్' చిత్రాలతో మంచి విజయాలను అందుకున్న దర్శకుడు తను. తాజాగా ఆయన చెప్పిన కథ.. నానికి బాగా నచ్చడంతో ఆ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలుస్తున్నది. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, హరీష్ పెద్ది ఈ సినిమాను నిర్మించనున్నట్టు సమాచారం. 2026లో ఈ సినిమాను సెట్స్‌కి వెళ్లే అవకాశం ఉంది.



# సాహిబా ప్రేమలో మునిగి తేలుతున్న విజయ్



అగ్ర హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం భారీ సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. తాజాగా ఆయన 'సాహిబా' పేరుతో హిందీ మ్యూజిక్ ఆల్బమ్‌లో నటించారు. 'హీరియే..' గీతంతో పాపులర్ అయిన స్వరకర్త, గాయని జస్లీన్ రాయల్ ఈ పాటను కంపోజ్ చేయడం విశేషం. ఈ గీతంలో విజయ్ దేవరకొండకు జోడీగా రాధిక మదన్ నటించారు. సుధాంశు సరియా దర్శకత్వం వహించారు. శుక్రవారం ఈ ఆల్బమ్‌ను విడుదల చేశారు. వింటేజ్ బ్యాక్‌డ్రాప్‌లో మెలోడీ ప్రధానంగా ప్రేమలోని సున్నిత భావోద్వేగాల్ని ఆవిష్కరిస్తూ ఈ పాట సాగింది. ఇందులో విజయ్ దేవరకొండ ఫొటోగ్రాఫర్‌గా కనిపించారు. 'హీరీయే..' గీతం తరహాలోనే 'సాహిబా' సైతం సంగీత ప్రపంచంలో సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని మ్యూజిక్ డైరెక్టర్ జస్లీన్ రాయల్ ఆశాభావం వ్యక్తం చేసింది. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో విజయ్ దేవరకొండ ఓ పాన్ ఇండియా చిత్రంలో నటిస్తున్నారు. ఇటీవలే కేరళలో ఓ షెడ్యూల్ జరిగింది. ఈ సినిమాతో పాటు రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో పీరియాడిక్ చిత్రంలో నటిస్తున్నారు విజయ్ దేవరకొండ.

# ఆఫర్ ఇస్తానంటే.. వార్నింగ్ ఇచ్చి వచ్చేశా..? కావ్యా థాపర్

టాలీవుడ్ బిజీ హీరోయిన్స్‌లో కావ్యా థాపర్ ఒకరు. ఓటీటీ మూవీ 'ఏక్ మినీ కథ' ఆమె తొలిహిట్ కాగా, ఫస్ట్ థియేటర్ హిట్ 'ఊరుపేరు భైరవకోన'. పూరీ జగన్నాథ్ 'డబుల్ ఇస్మార్ట్', రవితేజ 'ఈగల్', గోపీచంద్ 'విశ్వం' సినిమాలతో బిజీ హీరోయిన్‌గా అవతరించింది కావ్యా థాపర్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ ప్రారంభంలో ఎదురైన చేదు అనుభవం గురించి ఆమె మాట్లాడుతూ 'నేను నటిని కావడం మా నాన్న కల. ఆ కల నిజం చేయడానికే మోడలింగ్‌లోకి అడుగుపెట్టా. మోడల్‌గా వచ్చిన గుర్తింపే, తర్వాత కాలంలో నన్ను హీరోయిన్‌ని చేసింది. కెరీర్ పరంగా ఇప్పుడు సంతృప్తిగా ఉన్నా. భవిష్యత్ కూడా ఆశాజనకంగానే ఉంది. అయితే, నాకు ఈ స్థాయి తేలిగ్గా రాలేదు. కెరీర్ ప్రారంభంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా. మోడలింగ్ చేస్తున్న కొత్తలో ఓ వ్యక్తి ఆఫర్ ఇస్తానని నన్ను తన ఆఫీస్‌కి పిలిచాడు. తీరా వెళ్లాక, 'కమిట్మెంట్ ఇస్తే నాలుగు యాడ్స్ ఆఫర్ ఇస్తా..' అన్నాడు. నాకు అలాంటివి ఇష్టం ఉండదనీ, మరోసారి పిలవొద్దని వార్నింగ్ ఇచ్చి తిరిగొచ్చేశాను. గ్లామర్ ఫీల్డ్‌లో ఇలాంటివి సహజమని అప్పుడే అర్థమైంది. అందుకే.. బలహీనతలకు దూరంగా.. ఆత్మగౌరవంతో ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నా. దేవుడి దయవల్ల ఆ తర్వాత నాకు అలాంటి అనుభవాలేం ఎదురుకాలేదు.'అంటూ చెప్పుకొచ్చింది కావ్య థాపర్.



# ధనుష్‌పై నయక విమర్శలు



లేడి సూపర్ స్టార్ నయనతార తమిళ అగ్ర కథానాయకుడు ధనుష్‌పై విమర్శలు గుప్పించింది. నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన తన డాక్యుమెంటరీలో నేను నటించిన నానుమ్ రౌడీ దాన్(తెలుగులో నేను రౌడీనే) పాటలు వినియోగించుకోవడానికి అవకాశం ఇవ్వకపోగా.. రూ.10 కోట్లు డిమాండ్ చేస్తున్నాడని తెలిపింది. ఈ సందర్భంగా బహిరంగ లేఖను ఎక్స్ వేదికగా విడుదల చేసింది. నయనతార, విజయ్ సేతుపతి ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం నానుమ్ రౌడీ దాన్. ఈ సినిమాకు నయనతార భర్త విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహించగా.. వండర్ బేర్స్ బ్యానర్‌పై ధనుష్ ఈ సినిమాను నిర్మించాడు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన ఈ సినిమాలోని సాంగ్స్ ఎంత పెద్ద హిట్ అయ్యయ్యో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అయితే రీసెంట్‌గా నయనతారపై నెట్‌ఫ్లిక్స్ ఒక డాక్యుమెంటరీని విడుదల చేసింది. దీనికి సంబంధించిన ప్రోమోలో నానుమ్ రౌడీ దాన్ సినిమాలోని పాటలను నయనతార వాడుకున్నందుకు ధనుష్ నయనతారకు నోటీసులు పంపినట్లు తెలుస్తుంది. అంతేగాకుండా రూ.10 కోట్లు డిమాండ్ చేసినట్లు సమాచారం. ఇదే విషయంపై నయనతార ప్రస్తావిస్తూ.. మీరు మీ తండ్రి, సోదరుడి సాయంతో హీరో అయ్యారు. నేను నా రెక్కల కష్టంతో పైకొచ్చాను. నా జీవితంపై నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ తీస్తోంది. అందులో మీరు నిర్మించిన నానుమ్ రౌడీ దాన్ సినిమాలోని సన్నివేశాలు వాడుకునేందుకు ఎన్‌వోసీ అడిగితే రెండేళ్ల నుంచి తిప్పించుకుంటున్నారు. 3 సెకన్లకు రూ.10 కోట్లు కట్టాలా?' అని ధనుష్‌పై విమర్శలు గుప్పించింది.


Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written